Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 175 | హైదరాబాద్ | మంగళవారం 19 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా విధివిధానాలు

# నేడు ఖరారు!

### ఉపముఖ్యమంత్రి భట్టి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం భేటీ

**హైదరాబాద్, మే 18 (ప్రజాతీర్పు):**

రాష్ట్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్ సందర్భంగా ప్రకటించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై మంగళవారం కీలక భేటీ జరగనుంది. సచివాలయంలో సాయంత్రం ఐదు గంటలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగే మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో పథకం విధివిధానాలను ఖరారు చేయనున్నారు. ఉపసంఘం సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమాం రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సమావేశంలో పాల్గొంటారు. ఉన్నతాధికారులు, పథకం అమలుకు నిర్దేశించిన భాగస్వామ్య సంస్థల ప్రతినిధులతో ఈ సందర్భంగా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల సార్వత్రిక జీవిత బీమా ప్రయోజనాన్ని కల్పిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. అనంతరం దీనిపై విస్తృతస్థాయిలో చర్చలు జరిగాయి. తెల్లరేషన్ కార్డులున్న వారికి పథకం అమలు చేయాలనే ప్రతిపాదన వచ్చినట్లు ముఖ్యమంత్రి

- మిగతా 2వ పేజీలో





# బీఆర్ఎస్ X బీజేపీ

## సిరిసిల్లలో లడాయి.. రణరంగంగా నేతన్న చౌరస్తా


- కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ ఆందోళన
- అడ్డుకునే ప్రయత్నం చేసిన బీజేపీ శ్రేణులు
- పరస్పరం చెప్పులతో దాడులకు దిగిన ఇరు పార్టీల శ్రేణులు
- లాఠీచార్జీ చేసి చెదరగొట్టిన పోలీసులు

**సిరిసిల్లలో బీఆర్ఎస్ శ్రేణు లు ఆందోళనకు దిగగా.. బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే ఇరువర్గాల మధ్య మాటామాట పెరిగి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు కలుగజేసుకుని లాఠీచార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.**

**హైదరాబాద్, మే 18 (ప్రజాతీర్పు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం నేతన్న చౌరస్తా వేదికగా బీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ కొడుకుపై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో..ఆయనను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, అందు కు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలు చేయాలని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా సిరిసిల్లలోనూ బీఆర్ఎస్ శ్రేణు లు ఆందోళనకు దిగగా.. బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే ఇరువర్గాల మధ్య మాటామాట పెరి గి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు కలుగజేసుకుని లాఠీచార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. కాగా బీఆర్ఎస్ ఆందోళన కు బస్టాండ్ సమీపంలోని చేనేత విగ్రహం వద్ద పోలీసులు అనుమతిచ్చారు. కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనాతో 29 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు ధర్నాకు

- మిగతా 2వ పేజీలో



## హరిత ఇంధనంలో సమష్టి కృషి

### నార్వే ప్రధానితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు

ఓస్లో: యూరప్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని మోదీ నార్వే ప్రధాని జోనాస్ గార్ స్టోర్‌తో శుద్ధ ఇంధనంలో సమష్టి కృషే ధ్యేయంగా హరిత వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నారు. శుద్ధ ఇంధనం మొదలు వాతావరణ మార్పులను తట్టుకోవడం, తక్కువ కర్బన ఉద్గారాలు వెదజల్లేలా సముద్రవాణిజ్యాన్ని ప్రోత్సహించడం, డిజిటల్ సాంకేతిక, అంతరిక్షం, ఆర్కిటిక్ ఖండంలో పరిశోధన దాకా పలు అంశాలపై నార్వే ప్రధానితో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. సోమవారం నార్వే రాజధాని నగరం ఓస్లోలో జోనాస్ గార్ స్టోర్‌తో విస్తృతస్థాయిలో చర్చల సందర్భంగా మోదీ మాట్లాడారు. "ఇరుదేశాల మధ్య బంధాన్ని హరిత వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుకోవాలని నిర్ణయించుకున్నాం. పర్యావరణ అనుకూల సుస్థిరాభివృద్ధి ధ్యేయంగా శుద్ధ ఇంధనంతోపాటు వాతావరణ మార్పుల కట్టడి, పర్యావరణ పరిరక్షణ కోసం ఇకపై భారత్, నార్వే కలిసి నడుస్తాయి. గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ తర్వాత భారత దేశ ప్రతిభ, అందిపుచ్చుకునే తత్వం, వేగాన్ని నార్వే

- మిగతా 2వ పేజీలో

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల రూపు రేఖలు మార్చడమే మా లక్ష్యం



- నిర్దేశిత లక్ష్యంలోగా మావోయిస్టులను నిర్మూలించాం
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా
- యాంటీ నక్సల్స్ ఆపరేషన్స్‌లో పాల్గొన్న అధికారులకు సత్కారం

**హైదరాబాద్, మే 18 (ప్రజాతీర్పు):**

రాబోయే ఐదేళ్లలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల రూపురేఖలు మార్చడం తమ తదుపరి లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. నిర్దేశిత లక్ష్యం 2026 మార్చి 31లోగా దేశంలో మావోయిస్టులను నిర్మూలించడంలో కృషి చేసిన పోలీసులు, భద్రతా బలగాలను సోమవారం జగదల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. దీంతోపాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కొత్తగా అందుబాటులోకి వచ్చిన సేవా కేంద్రాలను నేతనార్ గ్రామంలో అమిత్ షా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. తమ దగ్గర అభివృద్ధి జరగకపోవడం వల్లే ఆయుధాలు చేపట్టామనే తప్పుడు ప్రచారం చేస్తూ మావోయిస్టులు బస్తర్

- మిగతా 2వ పేజీలో



## ఇదే మన బుల్లెట్ ట్రైన్

న్యూఢిల్లీ: భారతీయ రైలు పట్టాలపై బుల్లెట్ వేగంతో పరుగులుపెట్టే తొలి బుల్లెట్ రైలు ఫొటోను భారతీయ రైల్వే సోమవారం విడుదలచేసింది. ఢిల్లీలోని రైల్వే మంత్రిత్వశాఖ భవనం నాలుగో నంబర్ గేటు వద్ద ఈ బుల్లెట్ రైలు ఫొటోను ప్రముఖంగా కన్పించేలా ఏర్పాటుచేశారు. దేశంలో తొలి బుల్లెట్ రైలు సర్వీసులను ముంబై--అహ్మదాబాద్ మార్గంలో ప్రవేశపెట్టనున్న విషయం తెల్సిందే. రైలు డిజైన్ స్పష్టంగా తెలిసేలా భారీ ఫొటోను పెట్టారు. పక్షి నుంచి స్ఫూర్తిపొంది పక్షి ముఖాకృతిలో ఇంజిన్‌భాగాన్ని డిజైన్‌చేశారు. రైలు కిందివైపు తెలుపు రంగు, పై వైపు కాషాయరంగు, మధ్యలో నలుపురంగుతో డిజైన్

- మిగతా 2వ పేజీలో

# ఐపీఎల్‌ను నిలిపి వేయండి

## కేంద్రం పై ఒత్తిడి.. పొదుపు మంత్రంలో భాగమే

**(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)**




ఐపీఎల్ 2026 సీజన్‌ను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిళు పెరుగుతున్నాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, ముఖ్యంగా అమెరికా-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఘర్షణల నేపథ్యంలో ఇంధన సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొంటూ కాంగ్రెస్ నేతలు ఈ డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు మంత్రాన్ని జపించిన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత భూపేశ్ బాఘేల్ తాజాగా స్పందించారు. సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ చేస్తూ.. ఐపీఎల్‌ను వెంటనే నిలిపివేయాలని మోదీని కోరారు. స్టేడియాలకు వేలాది మంది అభిమానులు ప్రయాణించడం వల్ల భారీగా ఇంధనం వినియోగమవుతోందని, విదేశీ ఆటగాళ్లకు డాలర్లలో చెల్లింపులు జరుగుతున్నాయని, బెట్టింగ్ కార్యకలాపాలు కూడా పెరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "ప్రధానమంత్రి గారు, వెంటనే ఐపీఎల్‌ను ఆపేయండి. దీంతో ఇంధనం ఆదా అవుతుంది. విదేశీ కరెన్సీ చెల్లింపులు తగ్గుతాయి. బెట్టింగ్ కూడా ఆగుతుంది" అంటూ బాఘేల్ తన పోస్టులో రాసుకొచ్చారు. బాఘేల్ చేసిన ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతుంది. నెటిజన్లు బాఘేల్ వర్షన్‌ను సమర్థిస్తూ ఐపీఎల్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. మోదీ కేవలం మాటలకే పరిమితం కాకుండా పొదుపు మంత్రాన్ని ఆచరించాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై నెట్టింట డిబేట్లు నడుస్తున్నా, కేంద్ర ప్రభుత్వం నుంచి గానీ, ఐపీఎల్ నిర్వాహకులు నుండి గానీ ఎలాంటి స్పందన లేదు. కాగా, దేశంలో ఇటీవల పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. త్వరలో ఈ పెంపు మరింత ఎక్కువ కానుందన్న సంకేతాలు కూడా అందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి విషయంలో ఇంధనంతో

- మిగతా 2వ పేజీలో



## వీడీ సతీశన్.. అనే నేను

- కేరళం సీఎంగా ప్రమాణం
- మరో 20 మంది మంత్రులు..
- గవర్నర్ ఆర్లేకర్
- ఆధ్వర్యంలో కార్యక్రమం
- ఏఐసీసీ చీఫ్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్, ప్రియాంక, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరు

త్రివేంద్రం, మే 18: కేరళం నూతన ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా సోమవారం ఉదయం వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ఆధ్వర్యంలో త్రివేంద్రంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన

- మిగతా 2వ పేజీలో



## కేరళ సీఎంగా

# సతీశన్ ప్రమాణం

### జూన్ 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణంపై ప్రకటన

తిరువనంతపురం: కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయానికి బాటలు వేసిన వి.డి.సతీశన్ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేశ్ చెన్నితాల సహా 20 మందితో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ మంత్రులుగా ప్రమాణం చేయించారు. యూడీఎఫ్ కూటమిలో రెండో అతిపెద్ద భాగస్వామి అయిన ఐయూఎంఎల్‌తో పాటు సహచర పక్షాలన్నిటికీ మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ, కేరళ మాజీ సీఎం పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. సతీశన్, ఆయన మంత్రివర్గ సహచరులు తొలి క్యాబినెట్ సమావేశంలో పాల్గొన్నారు. వచ్చే నెల 15 నుంచి మహిళలందరికీ కేఎస్ఆర్టీసీ

- మిగతా 2వ పేజీలో

## కేరళ సీఎంగా సతీశన్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆశా కార్యకర్తలకు, అంగన్‌వాడీ వర్కర్లకు గౌరవ భృతి పెంపుదల, వయోవృద్ధుల కోసం ఒక ప్రత్యేకశాఖ ఏర్పాటు తదితర నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన ఐదు గ్యారెంటీల్లో రెండింటిని అమలులోకి తెస్తున్నట్లు సీఎం ప్రకటించారు. కేరళలో యూడీఎఫ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలో నిజమైన ప్రగతికి బాటలు వేసినట్లైందని రాహుల్‌గాంధీ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

### ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా విధివిధానాలు

## నేడు ఖరారు!

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇటీవల మంత్రిమండలి సమావేశంలో దీనిపై చర్చించి.. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగే సమావేశంలో విధివిధానాలు ఖరారు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నివేదించే అవకాశం ఉన్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. జూన్ 2న ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ఇదే మన బుల్లెట్ ట్రైన్

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధంచేశారు. ఈ రైలు అందుబాటులోకి వచ్చాక దేశంలోనే తొలి హైస్పీడ్ సర్వీస్‌గా చరిత్రకెక్కనుంది. వచ్చే ఏడాది ఆగస్ట్ 15కల్లా ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి బుల్లెట్ రైలును ప్రజలకు చేరువచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రైలు అందుబాటులోకొస్తే ముంబై, అహ్మదాబాద్ నగరాల మధ్య ప్రయాణసమయం భారీగా తగ్గనుంది. ప్రస్తుతం ఈ నగరాల మధ్య ప్రయాణానికి ఏడు గంటల సమయం పడుతుండగా బుల్లెట్‌రైలులో కేవలం రెండు గంటల్లో చేరుకోవచ్చు. ముంబై తూర్పు సబర్బన్‌లోని విఖ్రోలీలో టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను రంగంలోకి దింపామని ప్రకటించిన మరుసటిరోజే బుల్లెట్ రైలు అధికారిక ఫొటోను భారతీయ రైల్వే విడుదలచేయడం గమనార్హం. 350 టన్నుల బరువైన 13.6 మీటర్ల చుట్టుకొలత ఉన్న టన్నెల్‌బోరింగ్ మెషీన్(టీబీఎం) కట్టర్‌హెడ్‌తో పనిపూర్తవుతుండటంతో సొరంగ మార్గంలో ప్రధాన షీల్డింగ్ పనులు వేగంగా పూర్తికానున్నాయని నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ సోమవారం ప్రకటించింది.

## ఐపీఎల్‌ను నిలిపి వేయండి

(మొదటి పేజీ తరువాయి)

ముడిపడి ఉన్న ఐపీఎల్‌ను కొనసాగించడం సబబు కాదని సగటు భారతీయుడు అభిప్రాయపడుతున్నాడు. మరోపక్క ఇంకో వర్షన్ కూడా వినిపిస్తుంది. టోర్నీ ముగియడానికి కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉండటంతో ఈ దశలో సస్పెండ్ చేస్తే భారీ ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రసార హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, టికెట్ ఆదాయం, ఫ్రాంచైజీల వ్యాపార ప్రయోజనాలు దెబ్బతినే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల రూపు రేఖలు మార్చడమే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. ఇటీవల మూడు వేల మంది మావోయిస్టులు లొంగిపోతే, అందులో రెండు వేల మందికి కనీసం రాయడం, చదవడం రాదని, ఈ ప్రాంతానికి మావోయిస్టులు చేసిన అన్యాయాలకు ఇదో ఉదాహరణ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేసిన కృషితో ఈ ప్రాంతం నుంచి మావోయిస్టులను నిర్మూలించామని పేర్కొన్నారు.

### 15 శాతం బస్తర్ ఆదివాసీల కోసం...

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ సూచనలతో బస్తర్‌లో గుజరాత్ తరహాలో పాడి పరిశ్రమ అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందని అమిత్ షా చెప్పారు. ఇకపై వచ్చే ఉద్యోగాల భర్తీ ప్రకటనల్లో 15 శాతం ఉద్యోగాలను బస్తర్ ఆదివాసీల కోసం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టులను నిర్మూలించేందుకు 2018 నుంచి విస్తృత ప్రయత్నాలు జరిగాయని అమిత్‌షా అన్నారు. ఢిల్లీలో పెద్ద పెద్ద భవనాల్లో కూర్చుని కాగితాలు, కంప్యూటర్ల మీద ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడానికి 2026 మార్చి 31వ తేదీని గడువుగా పెట్టుకున్నామని అమిత్ షా గుర్తుచేశారు. పై స్థాయిలో ఎన్ని ప్లాన్లు వేసినా వాటి క్షేత్రస్థాయిలో ఎలా అమలు చేస్తారనేది కీలకమని, ఆ విషయంలో వివిధ రాష్ట్రాల పోలీసు విభాగాలు, పారా మిలిటరీ బలగాలు, స్పెషల్ ఫోర్సులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేశాయని కితాబునిచ్చారు. ఆ ఆపరేషన్‌లో పాల్గొన్న బలగాలకు ఆయన అభినందనలు తెలిపారు.

### తెలంగాణకు అభినందనలు

బస్తర్‌లో మావోయిస్టుల ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ ఆ పార్టీకి దిశానిర్దేశం చేసే నేతల్లో ఎక్కువ మంది తెలంగాణకు చెందిన వారున్నారు. దీంతో నిర్దేశిత గడువులోగా మావోయిస్టులను నిర్మూలించడంలో తెలంగాణ పోలీస్ అధికారులు కీలకంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో జగదల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ భద్రతా సలహాదారు శివధర్‌రెడ్డి (మాజీ డీజీపీ), తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, మల్కాజ్‌గిరి సీపీ బి.సుమతి (ఎస్ఐబీ మాజీ చీఫ్), డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్, గ్రేహౌండ్స్) అనిల్ కుమార్‌ను అమిత్‌షా సత్కరించారు. మావోయిస్టు కార్యకలాపాల నిరోధానికి శివధర్‌రెడ్డి విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయ్, హోంమంత్రి విజయ్‌శర్మ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వీడీ సతీశన్.. అనే నేను

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో మరో 20 మంది మంత్రులు కూడా ప్రమాణం చేశారు. 10 ఏళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) మళ్లీ అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్ర రాజకీయ చరిత్రలో పూర్తిస్థాయి మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రమాణ స్వీకారోత్సవానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కేరళం మాజీ సీఎం పినరయి విజయన్, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ తదితరులు హాజరయ్యారు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం ముగిసిన తర్వాత సీఎంతోపాటు మంత్రులంతా లోక్‌భవన్‌లో గవర్నర్ ఇచ్చిన విందుకు హాజరయ్యారు. అక్కడి నుంచి నేరుగా సెక్రటేరియట్‌కు చేరుకుని మొదటి క్యాబినెట్ సమావేశంలో పాల్గొన్నారు.

### మంత్రులు వీరే..

కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రివర్గంలో రమేష్ చెన్నితల, సన్నీ జోసెఫ్, కె.మురళీధరన్, ఏపీ అనిల్‌కుమార్, పీసీ విష్ణునాథ్, టీ సిద్దిఖీ, బిందుకృష్ణ , కేఏ తులసి, రోజీ ఎం.జాన్, ఎం.లిజు, ఓజే జనీష్‌కు చోటు దక్కింది. మిత్రపక్షాల్లో ఇండియన్ నియన్ ముస్లిం లీగ్ (ఐఎంఎల్) నుంచి పీకే కుహాలికుట్టి, ఎన్.షంసుద్దీన్, కేఎం షాజీ, పీకే బషీర్, వీఈ అబ్దుల్ గఫూర్, 'కేరళ కాంగ్రెస్ – జోసెఫ్' నుంచి మోన్స్ జోసెఫ్, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ షిబు బేబీ జాన్, 'కేరళ కాంగ్రెస్ – నుంచి అనూప్ జాకబ్, సీపీఐ నుంచి సీపీ జాన్‌కు చోటు దక్కింది. వీరిలో షిబు బేబీ జాన్, సీపీ జాన్ భగవంతుడి పేరిట కాకుండా, దృఢ నిశ్చయంతో ప్రమాణం చేస్తున్నామని ప్రకటించారు. అలాగే, ఆంగ్లంలో ఒక్క కె.మురళీధరన్ మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు.

# హరిత ఇంధనంలో సమష్టి కృషి

(మొదటి పేజీ తరువాయి)

సాంకేతికత, పెట్టుబడులతో జోడించి రెండు దేశాల పరిశ్రమలు, సంస్థలు క్లీన్ ఎనర్జీ మొదలు బ్లూ ఎకానమీ, గ్రీన్ షిప్పింగ్ దాకా ఎన్నో రంగాల్లో అద్భుతాలు సృష్టించనున్నాయి. సత్సంబంధంలో భారత్, యూరప్ కొత్త స్వర్ణయుగంలోకి అడుగుపెడుతున్నాయి. వచ్చే 15 ఏళ్లలో భారత్‌లోకి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులతోపాటు పది లక్షల ఉద్యోగాల కల్పనకు భారత్, యురోపియన్ స్వేచ్ఛా, వాణిజ్య ఒప్పందం బాటలుపరుస్తుంది. వచ్చే నాలుగేళ్లలో నార్వే, భారత్ ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఆర్కిటిక్‌లో భారత పరిశోధనా కేంద్రం 'హిమాద్రి'కి నార్వే ఎంతగానో సాయపడుతోంది. ఇస్రో, నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య అవగాహన ఒప్పందం కుదరడం సంతోషకరం. ఆహార, ఇంధన భద్రత మొదలు పలు రంగాల్లో ఇరుదేశాల మధ్య బంధం సమున్నత శిఖరాలకు చేరుకోబోతోంది. ఉక్రెయిన్‌కావొచ్చు పశ్చిమాసియా సంక్షోభంకావొచ్చు ఏదైనా సంఘర్షణను చర్చలు, సంప్రతింపులు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోగలం. శాంతిస్థాపనకు భారత్, నార్వే ఎల్లప్పుడూ కృషిచేస్తాయి"అని మోదీ వ్యాఖ్యానించారు.



### మోదీకి నార్వే అత్యున్నత పురస్కారం

నార్వే అత్యున్నత పౌర పురస్కారం 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది రాయల్ నార్వేనియన్ ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను మోదీ అందుకున్నారు. భారత్--నార్వే సత్సంబంధాలను సమున్నత శిఖరాలకు చేర్చేందుకు మోదీ చేస్తున్న కృషి, ఆయన దార్శనిక నాయకత్వానికిగాను మోదీని ఈ పురస్కారంతో గౌరవిస్తున్నట్లు నార్వే ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ మెడల్‌ను రాజప్రాసాదంలో నార్వే రాజు హరాల్డ్–5 స్వయంగా మోదీకి ప్రదానంచేశారు.

### మోదీ పారిపోయారు: రాహుల్

మీడియా ఎదుట నార్వే ప్రధానితో మోదీ కరచాలనంచేశాక మీడియా ప్రతినిధుల నుంచి ఎలాంటి ప్రశ్నోత్తరాలను స్వీకరించకుండానే భారత ప్రధాని వెనుతిరిగారు. దీనిపై నార్వే మీడియా ప్రతినిధులు అసహనం వ్యక్తంచేశారు. "మోదీ మా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారు. ప్రపంచ పత్రికాస్వేచ్ఛలో నార్వే అగ్రస్థానంలో ఉంది. అదే భారత్ 157వ స్థానంలో అట్టడుగున ఉంది. పాలస్తీనా, ఎమిరేట్స్, క్యూబా లాంటి దేశాల పక్కన ఆగిపోయింది"అని హెలీ లింగ్ అనే జర్నలిస్ట్ ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ స్పందిస్తూ 'ఎక్స్'లో సోమవారం ఒక పోస్ట్‌పెట్టారు. "భయపడనప్పుడు దాచిపెట్టాల్సిన పనేలేదు. మీడియా అడిగేప్రశ్నలకు సమాధానం చెప్పలేక మోదీ పారిపోయారు. ఇలా చేస్తే భారత పరువు పోదా?"అని రాహుల్ నిలదీశారు.



# పాక్ సైన్యం ఊచకోత

- 35 మంది బలూచ్ ఉగ్రవాదుల హతం
- సైన్యం అదుపులో ముగ్గురు కీలక కమాండర్లు

ఇస్లామాబాద్, మే 18: పాకిస్తాన్‌లో భద్రతా దళాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. బలూచిస్తాన్ ప్రాంతంలో జరిగిన ఉమ్మడి దాడిలో 35 మంది తిరుగుబాటుదారులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు కీలక కమాండర్లను సైన్యం సజీవంగా పట్టుకుంది. బలూచిస్తాన్‌లోని మంగ్లా జర్ఘాన్ ఘర్ ప్రాంతంలో కొన్ని రోజులుగా ఈ నిఘా ఆధారిత చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విషయాన్ని బలూచిస్తాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి షాహిద్ రింద్ అధికారికంగా ధ్రువీకరించారు. క్వెట్టా నగరంలో జరిగిన ఒక మీడియా సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడిం చారు. మే 13వ తేదీన ఈ భారీ సైనిక ఆపరేషన్ ప్రారంభమైంది. నాలుగు రోజులుగా ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లోనే భారీ సంఖ్యలో ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు కీలక కమాండర్లను సైన్యం అదుపులోకి తీసుకుంది. సరిహద్దుల అవతలి నుంచి జరిగిన భీకర దాడుల వల్ల చమన్ ప్రాంతంలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. అక్కడి స్థానిక ప్రజలు శిథిలాల మధ్య భయాందోళనలతో కాలం గడుపుతున్నారు. ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల కదలికలను అణచివేయడానికి సైన్యం గాలింపు చర్యలను మరింత తీవ్రం చేసింది.

# బీఆర్ఎస్ X బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీకి గాంధీ చౌక్ వద్ద నిరసనకు పోలీసులు అనుమతి ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. బండి సంజయ్ రాజీనామా చేయాలంటూ ప్లకార్డులతో నేతన్న చౌరస్తా వేదికకు చేరుకున్నారు. అయితే శాంతియుతంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ నిరసన వద్దకు పెద్దఎత్తున బీజేపీ కార్యకర్తలు చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ శ్రేణులను రెండుసార్లు పోలీసులు చెదరగొట్టినా వారు తిరిగివచ్చి 'కేటీఆర్ డౌన్ డౌన్' అంటూ చేనేత చౌరస్తా వద్ద బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. బండి సంజయ్‌ని బర్తరఫ్ చేయాలని 'బండి సంజయ్ డౌన్ డౌన్' అంటూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి, తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు పోటాపోటీగా చేపట్టిన ధర్నా కార్యక్రమం కాస్తా, పరస్పర విమర్శలు, తోపులాటలతో రణరంగంగా మారింది. చూస్తుండగానే ఇరు పార్టీల శ్రేణులు పరస్పరం చెప్పులతో దాడులకు దిగారు. కొట్టు కునే స్థాయికి చేరడంతో స్థానికులు, పాదచారులు భయాందోళనకు గురయ్యారు. పరిస్థితి చేతులు దాటి పోతుండటంతో జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే స్వయంగా రంగంలోకి దిగారు. భారీగా పోలీస్ బలగాలను మోహరించి పరిస్థితిని సమీక్షించారు. ఎంత సర్దిచెప్పినా వినకుండా, పోలీసులకు ముప్పుతిప్పలు పెడుతున్న ఇరు పార్టీల నేతలను, కార్యకర్తలను అదుపు చేయడానికి పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. లాఠీలకు పనిచెప్పిన పోలీసులు ఘర్షణ పడుతున్న ఇరువర్గాలను చెల్లాచెదురు చేశారు. నిరసనకారులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ హఠాత్పరిణామంతో సిరిసిల్ల ప్రధాన రహదారిపై వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నేతన్న చౌరస్తా వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తూ పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనతో సిరిసిల్ల పట్టణంలో ప్రస్తుతం ప్రశాంతత ఉన్నప్పటికీ, అంతర్గతంగా తీవ్ర రాజకీయ ఉత్కంఠ కొనసాగుతోంది.





# లారీలు రాక.. ధాన్యం పోక!

## మెదక్ జిల్లా పాపన్నపేట, కొల్చారంలో రాస్తారోకోలు

నల్లగొండ/పాపన్నపేట/కొల్చారం, మే 18: ధాన్యం తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయడం లేదని నిరసిస్తూ మెదక్ జిల్లా పాపన్నపేట, కొల్చారం మండలాల్లో రైతులు నిరసనలు చేపట్టారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని మిన్పూర్ రైతులు మెదక్ రహదారిపై బైఠాయించారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ధాన్యం తరలింపులో వాహనాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలం అయ్యారని, వాతావరణం మార్పులతో అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం తడిసిపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని వాపోయారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోతుండగా, వాటిని తరలించేందుకు అవసరమైన లారీలు అందుబాటులో లేక రైతులు రోడ్డెక్కే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుల తరబడి ధాన్యం తూకం కాకపోవడంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రాత్రింబవళ్లు అక్కడే కాపలా కాస్తున్నామన్నారు. తూకం పూర్తున ధాన్యాన్ని మిల్లులకు తరలించకపోవడంతో కొత్తగా వచ్చిన ధాన్యానికి స్థలం లేక కేంద్రాలు కిక్కిరిసిపోయాయని వాపోయారు. లారీలు సరిపడా ఏర్పాటు చేయడంలో అధికారుల వైఫల్యం కారణంగా సమస్య మరింత తీవ్రమైందని రైతులు ఆరోపిస్తున్నారు. హమాలీలు, వాహనాల కొరతగా ఉండటంతో లోడింగ్ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని వాపోయారు. నిర్వాహకులు నచ్చజేప్పే ప్రయత్నం చేసినప్పటికి రైతులు ససెమిరా అంటూ భీష్మించడంతో విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ రైతులను నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకుండా రోడ్డు పై బైటయించడంతో స్థానిక తహసీల్దార్ కు ఎస్ఐ ఫోన్‌లో తెలుపడంతో లారీలు కేంద్రానికి సమకూర్చుతానని తెలుపడంతో శాంతించిన రైతులు నిరసనను విరమించారు. కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో 765డి జాతీయ రహదారిపై రైతులు సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. గ్రామంలో ఇప్పటికే సుమారు 3,500 వడ్ల సంచులు తూకం వేసి ఐదు రోజులు గడిచినా ఒక్క లారీ కూడా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయమై గ్రామ సర్పంచ్ దయాకర్ గౌడ్ లారీ యూనియన్ ప్రతినిధులను ప్రశ్నించగా, బయట ప్రాంతాల్లో రూ.15 వేల వరకు చెల్లిస్తున్నారని, ఇక్కడ రూ.17 వేల నుంచి రూ.20 వేల వరకు చెల్లిస్తేనే లారీలు పంపిస్తామని చెప్పినట్లు రైతులు ఆరోపించారు. లారీ యూనియన్ అధిక చార్జీలు డిమాండ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య వెంటనే పరిష్కరించకపోతే వందలాది మంది రైతులతో కలిసి మళ్లీ జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్ఐ మహ్మద్ మోహినొద్దీన్ ఘటనాస్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి లారీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయాకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, సిద్ధిరాములు, యాదయ్య, మహిపాల్, దినేష్, దుర్గయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

### నల్లగొండలో బీఆర్ఎస్ మహా ధర్నా

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వానికి ముందు చూపు లేదని సీఎం రివ్యూలన్నీ రియల్ ఎస్టేట్‌పైనే ఉన్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం నల్లగొండ కలెక్టర్ కార్యాలయం వద్ద ధాన్యం కొనుగోలు విషయమై రైతు మహాధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి డబ్బు సంచులు ఢిల్లీకి తీసుకెళ్లడమే సరిపోతుందని ఆరోపించారు. ప్రధాని మోదీ పక్కన కూర్చుని రైతుల సమస్యల గురించి కాకుండా రియల్ ఎస్టేట్ గురించి మాత్రమే అడిగాడన్నారు. దోచుకుని దాచుకొని పారిపోవడమే సీఎం రేవంత్ లక్ష్యమని ఆరోపించారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆనాటి సమైక్య రాష్ట్రంలో ఉన్న రైతుల కష్టాలే ఇప్పుడు వచ్చాయన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని రైతులు చెప్పులతో కొట్టాలన్నారు. ఈ జిల్లా సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. వడ్లలో తరుగు తీస్తాం అంటే ఊరుకోబోమని హెచ్చరించారు. జిల్లాలో మంత్రులు, మిల్లర్లు కుమ్మక్కు అయి రైతులను దోచుకుంటున్నారన్నారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలె కంచర్ల భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, గాదారి కోశోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తండు సైదులు గౌడ్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్ పాల్గొన్నారు.



## ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ మారథాన్‌కు భారీ స్పంద

- ప్రతి ఒక్కరూ శారీరకంగా ఫిట్‌గా ఉండాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
- ఉత్సాహంగా సాగిన మారథాన్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 18 (ప్రజాతీర్పు ):**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవనం కోసం యోగా, వ్యాయామాలను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక యువజన, క్రీడా వారోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన “ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ, మారథాన్ అండ్ ఫిజికల్ లిటరసీ” కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) నుంచి ప్రారంభమైన మారథాన్ ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. యువత, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, యోగా, శారీరక వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. నిరంతర శారీరక శ్రమ వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేసుకోవచ్చని, భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. యోగా, ఎక్సర్‌సైజ్‌ల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ప్రేక్షకులను విశేషంగాఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఈఓ భోజన్న, సిపిఓ జీవరత్నం, మునిసిపల్ కమిషనర్ రవి బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 8వ, వార్డులో పర్యటించిన మేయర్ దర్శి మదూకర్ :

**(అరికిల్ల జయకుమార్,ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) మే18**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 08 వ డివిజన్ అరుణక్క నగర్ లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ ఆకస్మికంగా పర్యటించారు. ఆరునక్క నగర్ లో గత 20 ఏండ్లుగా ఉన్న మెయిన్ డ్రైనేజీ నీ జేసిబి సహాయంతో చెట్లు మరియు పూడికను తొలగించారు. రానున్న వర్షాకాలం ను దృష్టి లో ఉంచుకొని డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కొరకు మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాళ ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకువెళ్ళి శాశ్వత పరిష్కారం కోసం నిధులను మంజూరు చెపిస్తానని హమీఇచ్చారు. స్థానిక ప్రజలతో పర్యటించి డివిజన్ లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గారితో పాటు స్థానిక కార్పొరేటర్ మేకల రాము, 08వ డివిజన్ ఇంఛార్జి అట్కాపురం సతీష్ , నస్పూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిని రాజేష్,నియోజక వర్గ అధ్యక్షులు నరిగే నరేష్,వార్డ్ ఆఫీసర్,మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

- రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 18.**

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సందర్శించి,కొనుగోలు ప్రక్రియ,కేంద్రం లో వసతి సదుపాయాలు పై రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మీ పూర్ మొక్కజొన్న కొనుగోలు పై రైతులు సంతోషం వ్యక్తం చేశారు,కోరిన వెంటనే కొనుగోలు కేంద్రం మంజూరు చేసి,రైతులకు ఇబ్బంది లేకుండా అవసరమైనపుడు గన్ని సంచులు మంజూరుకు కృషి చేస్తున్న జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు గ్రామ రైతులు.

ఈ కార్యక్రమంలో కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు ఏ ఎం సి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి ఉప సర్పంచ్ సత్తిరెడ్డి మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు తిరుపతి రెడ్డి చెరుకు జాన్ గర్వందుల గంగన్న మాజీ ఆత్మ ఛైర్మెన్ ఏలేటి రాజిరెడ్డి మాజీ ఖఎఖ డైరెక్టర్ పురిపాటి రాజి రెడ్డి,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాపు రెడ్డి, ఏనుగు గంగారెడ్డి గడ్డం గోపాల్ రెడ్డి రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో పెట్రోల్, డీజిల్‌ల కొరత






### ఏ మండలంలో కూడా లేని ప్రత్యేకంగా డివిజన్లో ఇంధనాల కొరత

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) మే 18**

గత వారం రోజుల నుండి బైశీసా పట్టణంలోని వివిధ పలు పెట్రోల్ బంకులలో వాహనాలు ద్విచక్ర,అలాగే ట్రాక్టర్, బొలెరో, హార్వెస్టర్ రిలయన్స్ పెట్రోల్ బంక్,హెచ్ పీ,ఇండియన్, భరత్, నయారా ఇలా అనేక పెట్రోల్ పంపు లలో ప్రజలు,చాలా ఇబ్బంది.పడుతున్నారు.తీవ్రమైన ఎండలో కూడా డ్యూటీకి వెళ్లాలంటే ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటే పెట్రోల్ దొరకడం లేదు గంటల తరబడిన కూడా పొద్దున రెండు గంటలు మాత్రమే వేస్తున్నారు కావున ఈ యొక్క బైంసా పట్టణంలోని ముధోల్ నియోజకవర్గం ఏడు మండలాలు కలవు కావున మండలంలో లేని కొరత ఒక నియోజకవర్గంలో వచ్చిందంటే మళ్ళీ అంత జనాలు వచ్చేది కూడా బైంసా పట్టణంలోని,వివిధ గ్రామాల్లో రైతన్నలు,ప్రజలు రాకపోకలు ఉంటాయి.ముఖ్యంగా బైంసాల వ్యవసాయ మార్కెట్ ఉంది.వ్యవసాయ పనులకు సంబంధించిన వస్తువులు కొనుగోలు చేయడానికి బైంసామార్కెట్ నందు,రాకపోకలుకొనసాగించడం జరుగుతుంది.కాబట్టి రైతులకు సామాన్య ప్రజలకు చిన్న కారు సన్నకారు రైతులకు అలాగే చిరు వ్యాపారులకు ఇంధన కొరత ఉండటం వల్ల చాలా ఇబ్బందులు,ఎదుర్కొంటున్నారని పట్టణ ప్రాంత ప్రజలు గ్రామీణ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ మరియు డీజిల్ పై రేటు పెంచి ఇంత సుంకం వేస్తున్న కూడా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.రాబోయేది ఖరీఫ్ సీజన్,ఇతర వ్యవసాయ రంగాలకు ట్రాక్టర్ నడవాలంటే పొలంలో దున్నాలంటే డిజిల్ తప్పక అవసరం అలాంటప్పుడు రైతన్నలకు కూడా ఎంతో ఇబ్బందులు పడుతున్నారు.



## నిర్మల్ పోలీస్... మీ పోలీస్

- ఏక కాలంలో జిల్లా వ్యాప్తంగా నలువైపులా నాకాబంది
- ప్రధాన రహదారులు, చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 18(ప్రజాతీర్పు ):**

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం రెండు గంటలపాటు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నాకాబంది నిర్వహించబడింది. ఈ నాకబందిలో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్ మేధా మోరల్ స్కూల్ వద్ద, బైంసా ఏఎస్పీ సాయి కిరణ్ బైంసా పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన చౌరస్తాలు, రహదారులు, చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించి నంబరు ప్లేటు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా వాహన పత్రాలు, లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ వాహన చోదకులకు స్పాట్ చలనాలు వేయడం జరిగింది. నిర్వహించిన నాకబంది కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 156 స్పాట్ చలనా కేసులు నమోదు కాగా, 37200 రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఇంకా 228 వాహనాలకు 57090 రూపాయల జరిమానా విధించడమైనది. అంతే కాకుండా దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న 173 వాహనాలకు 57855 రూపాయల పెండింగ్ చాలానాల అమౌంట్ వసూలు చేయడం జరిగింది. మరియు 41 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహన చోదకులకు తెలియజేస్తూ ఎవరైన ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం అందదు అని తెలియ జేశారు. ఈ అంశాలనుఅన్నింటిని గుర్తు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని సూచించారు. అంతేకాకుండా, జిల్లా వ్యాప్తంగా పోలీసులు అనుమానాస్పద వాహనాలతో పాటు వ్యక్తులను కూడా పూర్తిగా తనిఖీ చేశారు.ముఖ్యంగా అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, గంజాయి, నిషేధిత మద్యం,ఇతర నిషేధిత వస్తువులను గుర్తించి అడ్డుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల ద్వారా చట్టవిరుద్ధమైన వస్తువుల రవాణాను సమూలంగా అరికట్టడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ నాకాబందిలో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, బైంసా ఏఎస్పీ సాయి కిరణ్ , ఇన్స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు వెంటనే అమలు పరచాలి

రాష్ట్ర బి సి సంక్షేమ కార్యదర్శి లక్ష్మీనారాయణ...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 18.**

సోమవారం ఉదయం జగిత్యాల జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం లో అదనపు కలెక్టర్ జి. రాజగౌడ్ కు వినతి పత్రం అందజేసిన బీసీ నాయకులు. బీసీ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోనికి రావడానికి నిరుద్యోగుల ఓట్లే ప్రధాన కారణం. గత ప్రభుత్వం నిరుద్యోగలను నిర్లక్ష్యం చేసినందున వారి యొక్క ఆగ్రహానికి గురియై ఓటమి పాలు అయినారు. రేవంత్ రెడ్డి , రాహుల్ గాంధీ లు ప్రతి ఎన్నికల ప్రచారంలో ఉద్యోగాలు భర్తీ చేస్తామని విస్తృతంగా ప్రచారం చేసి నిరుద్యోగుల నమ్మించినారు. కానీ, అధికారంలోకి వచ్చి రెండున్నర (2 1/2)సంవత్సరాల తర్వాత కూడా నిరుద్యోగులను పట్టించుకోకపోవడం చాలా దారుణం. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 69 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసినారు. ఇంకా వివిధ శాఖలో భారీ ఎత్తున ఖాళీలు ఉన్నాయి. రిటైర్మెంట్ వలన, ప్రమోషన్ల వలన ఏర్పడిన ఖాళీలు భర్తీ చేయలేదు. అలాగే కొత్త జిల్లాలు, కొత్త మండలాలు, అదనపు ఆఫీసులు ఏర్పడిన తర్వాత కూడా అదనపు పోస్టులు సృష్టించడం లేదు. భర్తీ చేయడంలేదు. వీటి యందు ఇంచార్జిలను నియమించుట ద్వారా కార్యకలాపాలు సరిగా కొనసాగడం లేదు. పరిపాలన కుంటుపడుతున్నది. ముఖ్యంగా పోలీస్ శాఖలో 18వేల కానిస్టేబుల్స్, ఎస్.ఐ.లు తదితర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో, ఆదర్శ పాఠశాలల్లో, కస్తూరిబా పాఠశాలల్లో, ఎయిడెడ్ పాఠశాలల్లో కలిపి 30వేల పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. యూనివర్సిటీల్లో ప్రొఫెసర్, లెక్చరర్ల పోస్టులు 80% ఖాళీగా ఉన్నాయి. కావున రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి, 12000 కోట్ల బీసీ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి.లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరిస్తూ తెలంగాణ బీసీ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ గారు, తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్ గారు రాష్ట్ర బీసీ నాయకులు వెన్న మహేష్, జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు గుంటి గంగారాం,కాసారపు సతీష్ గౌడ్, బందెల మల్లయ్య, సాల్వేర్ రాజేశం, పిండేరు శ్రవణ్ కుమార్, పాపాన్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి






### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 18**

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా క్రీడాధికార సంస్థ మైదానం వరకు చేపట్టిన తెలంగాణ మారథాన్-ఫిజికల్ లీటరసి కార్యక్రమంలో డి సి పి భాస్కర్, గుడిపేట 13వ పటాలము కమాండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, ఎ. సి. పి. ప్రకాష్, యువతీ యువకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశం యువ భారతదేశం అని, దేశంలో యువ జనాభా అధికంగా ఉందని తెలిపారు. రాష్ట్ర, దేశ అభివృద్ధిలో యువత అత్యంత కీలకమని, దేశ అభివృద్ధి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. ఆరోగ్యం, క్రమశిక్షణ కలిగి ఉండాలని, వ్యాయామం, యోగ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని యువత వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత తెలంగాణగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. “నో టు డ్రగ్స్ - ఎస్ టు ఎక్సర్సైజ్” నినాదం దిశగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక రుగ్మత, మానసిక ఆందోళనల నుంచి బయటపడవచ్చు అని, అనారోగ్యం దరిచేరకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యువతి యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం!

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా.

**(పగడాల రామారావుప్రజా తీర్పు బయ్యారం. మండల ప్రతినిధి) మే 18**



బయ్యారం స్థానికమండల పరిధి కొత్తపేట గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శులు సనప పోమ్మయ్య, బానోత్ ఉక్లా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. బంగారం ధరలను పెంచే ప్రభుత్వాలకు రైతు పంటలపై మాత్రం చిత్తశుద్ధి కనిపించడం లేదని అన్నారు. దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. కార్మిక చట్టాల అమలు కోసం ప్రజలు మరోసారి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజా సంపదను కాపాడుకోవడానికి ఎర్రజెండా పార్టీల నాయకత్వంలో ప్రతిఘటన ఉద్యమాలు అవసరమని పేర్కొన్నారు. సీతారాం ప్రాజెక్టు నీటిని రోల్లపాడు చెరువు నుంచి ఇల్లందు, బయ్యారం చెరువులకు మళ్లించి వేలాది మంది రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి గిరిజన, ఆదివాసీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలిక వేధింపుల కేసులో నిందితులపై ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అశోకన్నా విమర్శించారు. పేదలపై ఒకలా, పెద్దలపై మరోలా చట్టం అమలు చేయడం సరికాదని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అటవీశాఖ అధికారుల దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శారు కవిత, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, ఏఐకేఎంఎస్ నాయకులు మట్టపల్లి అంజయ్య, గుగులోతు రామచంద్రు, అరుణోదయ నాయకులు బుజ్జయ్య, నారాయణ, పాపయ్య, పివైఎల్, ఐఎఫ్టియు నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కొత్తపేట గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.



## ఇందిరా భావన్ లో బొమ్మ శ్రీరామ్ అభినందన సభ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 18**

మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమించబడిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అభినందన సభ సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్లో సోమవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ ,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ ,ఆరేపల్లి మోహన్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ , కర్ర రాజశేఖర్ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ లు , మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కార్పొరేటర్లు ,సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ లు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల నాయకత్వం మరింత పటిష్ఠంగా ఉండేలా బొమ్మ శ్రీరామ్ కి జిల్లాలో మంచి అవకాశం వచ్చిందని అన్నారు. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నాయకత్వాన్ని బలపరచడానికి మున్నూరు కాపు నాయకులంతా సహకరించినట్టు తెలిపారు. గత 10 సంవత్సరాలుగా సంక్షేమ శాఖ నిర్వీర్యం ఐపోయిందని, భవనాల కిరాయి కట్టలేక మెస్ బకాయిలు చెల్లించే పరిస్థితి లేకుండే అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎప్పటికప్పుడు గ్రీన్ కారిడార్ ద్వారా అద్దెలు మెస్ ఛార్జీలు చెల్లిస్తున్నట్టు చెప్పారు . ప్రభుత్వ పాఠశాలలో విద్య బలోపేతం చేయాలని, ఉన్నత చదువులు చదివిన కుటుంబమే ఉన్నత స్థాయిలో ఉన్నాయని సర్వేలో తేలిందని పేర్కొన్నారు. త్వరలోనే బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మున్నూరు కాపు సోదరులకు సంక్షేమ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అంత ముందు ఎన్టీఆర్ విగ్రహం నుండి భారీ ర్యాలీ ద్వారా బొమ్మ శ్రీరామ చక్రవర్తికి స్వాగతం పలికారు.




## శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

- మత పెద్దలతో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ మీటింగ్లో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా): మే 18**

శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ అన్నారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం కొత్తగూడెం 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్ ఒ ఎంఫంక్షన్ హాలు నందు పట్టణంలోని మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు.పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని,ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కొత్తగూడెం పట్టణంలోని అన్ని మతాల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగానికి అసలైన గౌరవమా?

### పొలిటికల్ మైలేజ్ కోసం కాలయాపన ప్రహసనమా?

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 18**



వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ 9848559863

తెలంగాణ మలిదశ ఉద్యమం ముగిసి దశాబ్ద కాలం దాటినా, స్వరాష్ట్ర కల కోసం రక్తం చిందించిన నిజమైన పోరాటయోధుల గుర్తింపు ఇప్పటికీ ఓ అపరిష్కృత ప్రశ్నగానే మిగిలిపోయింది. ఈ నేపథ్యంలో, అర్హులైన ఉద్యమకారులను ఏరికోరి పారదర్శకంగా గుర్తించేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం, ఆ కమిటీ హైదరాబాద్లో తన తొలి సమావేశాన్ని నిర్వహించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది. ముఖ్యమంత్రి కేరళ పర్యటన ముగించుకుని రాగానే ఈ కమిటీ తన చారిత్రాత్మక కార్యాచరణను ఆయన ముందు ఉంచి తుది నిర్ణయాలు తీసుకోనుంది. అయితే, 1969 నాటి తొలిదశ పోరాటం నుండి 2014 వరకు సాగిన సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానంలో పాల్గొన్న లక్షలాది మందిలో.. నిఖార్సైన త్యాగధనులను వేరు చేయడం ప్రాక్టికల్గా సాధ్యమేనా? లేక ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం సాగదీసే కాలయాపన వ్యూహమా? అనే అంశంపై క్షేత్రస్థాయిలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. సానుకూల దృక్పథంతో విశ్లేషిస్తే, ఈ నిర్ణయం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడే ఒక చారిత్రాత్మక అడుగు. గత పాలకుల కాలంలో కేవలం రాజకీయ అండదండలు ఉన్న కొద్దిమందికే ప్రభుత్వ ఫలాలు అందాయనే అసంతృప్తి నిరుద్యోగుల్లో, మేధావుల్లో, సామాన్య ఉద్యమకారుల్లో బలంగా ఉంది. దానికి భిన్నంగా, ఇప్పుడు పార్టీల రంగులతో సంబంధం లేకుండా నిజమైన ఉద్యమకారులను ఏరిపారేయాలని కమిటీ గట్టిగా భావించడం హర్షణీయం. పైగా,ఉద్యమ కేంద్ర బిందువైన అమరవీరుల జ్యోతి కిందే ఈ కమిటీ శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం ఉద్యమ స్ఫూర్తికి ఇచ్చే అసలైన గౌరవంగా నిలుస్తుంది. కమిటీ ప్రతిపాదించిన నాలుగు వర్గీకరణలు కూడా అత్యంత శాస్త్రీయంగా, లోతుగా ఉన్నాయి. ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం, లాఠీచార్జీలు, కాల్పుల్లో అంగవైకల్యం పాలైన వారిని రెండవ కేటగిరీగా గుర్తించడం, జైలు శిక్షలు అనుభవించి జీవితాలను పాడుచేసుకున్న వారిని మూడవ కేటగిరీగా చేర్చడం సమంజసంగా ఉంది. అలాగే, క్షేత్రస్థాయి ఉద్యమకారుల కోసం వివిధ జేఏసీలు, 1969 నాటి సీనియర్ నాయకులు, ఉద్యోగ సంఘాలు, కళాకారులు,న్యాయవాదులు, సామాజిక సంఘాల నుంచి ప్రతిపాదనలు సేకరించాలని అనుకోవడం, కమిటీ స్వయంగా జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టి ప్రజల వద్దకే వెళ్లాలనుకోవడం ప్రజాస్వామ్యయుతమైన పద్ధతి. ఇది ఖచ్చితంగా అర్హులైన చివరి వ్యక్తికి కూడా న్యాయం చేకూరుస్తుందని ఆశించవచ్చు. అయితే, నాణేనికి ఉన్న మరో వైపును పరిశీలిస్తే ఈ ప్రక్రియ ఆచరణలో ఒక అగమ్యగోచరమైన టాస్క్ లా కనిపిస్తోంది. దాదాపు 45 ఏళ్ల పాటు సాగిన విభిన్న ఉద్యమాల్లో పాల్గొన్న కోట్లాది మంది ప్రజలను వడపోత పోయడం మానవమాత్రులకు సాధ్యమయ్యే పనేనా? ముఖ్యంగా, క్షేత్రస్థాయి ఉద్యమకారులను గుర్తించడానికి 'పేపర్ కటింగ్స్'ను సాక్ష్యంగా అడగడం క్షేత్రస్థాయి వాస్తవాలను వెక్కిరించడమే అవుతుంది. నాడు పల్లెల్లో, మారుమూల తండాల్లో పోలీసు లాఠీలకు ఎదురొడ్డి జెండా పట్టిన సామాన్య జనానికి పత్రికల్లో పేర్లు రాలేదు, ఫోటోలు పడలేదు. నాడు జైళ్ల పాలైన సగటు తెలంగాణ బిడ్డ దగ్గర దశాబ్దాల నాటి ఎఫ్ఐఆర్ కాపీలు, కోర్టు పత్రాలు భద్రంగా ఉంటాయా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. పైగా, వివిధ కుల,సామాజిక సంఘాల నుండి ప్రతిపాదనలు సేకరిస్తే.. సహజంగానే క్షేత్రస్థాయిలో సిఫార్సుల పర్వం మొదలై, రాజకీయ పట్టున్న పైరవీకారులకే గుర్తింపు కార్డులు దక్కే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్ర ఖజానా అప్పుల ఊబిలో ఉన్న తరుణంలో,మళ్లీ కొత్తగా లక్షలాది మందికి పెన్షన్లు, నివాస స్థలాలు, ఇతర తదనంతర ప్రయోజనాలు కేటాయించడం ప్రభుత్వానికి సాధ్యమేనా? అందుకే, ఇది కేవలం రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో పొలిటికల్ మైలేజ్ కోసమో,లేదా ఉద్యమకారుల డిమాండ్లను పక్కదారి పట్టించే కాలయాపన కోసమో వేసిన కమిటీ అనే విమర్శలను పూర్తిగా కొట్టిపారేయలేం. చివరగా, ఈచారిత్రాత్మక ప్రయత్నం తీవ్రమైన ఆచరణాత్మక అయోమయంలో పడింది. 1969 కాలం నాటి వృద్ధ ఉద్యమకారులు ఇప్పటికీ ఎంతమంది జీవించి ఉన్నారు? ఒకవేళ ఉన్నా వారి త్యాగాలకు ఆధారాలు ఎక్కడ దొరుకుతాయి? రాజకీయాలకతీతంగాఎంపిక చేస్తామని కమిటీ చెప్తున్నప్పటికీ,రేపు అధికార పక్షానికి అనుకూలంగా ఉన్నవారికే లబ్ధి చేకూరుతుందనే ఆరోపణలు రావడం ఖాయం. మరోవైపు, ఆల్ పార్టీ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపైకి వస్తాయా, లేక క్రెడిట్ కోసం రచ్చ చేసుకుంటాయా అనేది చూడాలి. పేపర్ కటింగ్స్ ఉన్నవారే ఉద్యమకారులైతే, తెరవెనుక ఉండి ఉద్యమానికి ఆర్థికంగా, నైతికంగా వెన్నుదన్నుగా నిలిచిన పౌరసమాజం పరిస్థితి ఏమిటి? జిల్లాల్లో పర్యటించే సమయంలో స్థానిక రాజకీయ వర్గాల మధ్య తలెత్తే ఘర్షణలను ఈ కమిటీ ఎలా ఎదుర్కొంటుంది? ఈ ప్రశ్నలన్నింటికీ కమిటీ వద్ద ప్రస్తుతానికి స్పష్టమైన రోడ్మ్యాప్ లేదు. ఆశావహ దృక్పథం, ఆచరణాత్మక వైఫల్యాల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఈ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ నిజమైన అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరుస్తుందో, లేక కేవలం మరొక రాజకీయ ప్రహసనంగా మిగిలిపోతుందో కాలమే నిర్ణయించాలి.



## మహిళా సాధికారత లక్ష్యం గా సదస్సు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 18.**

మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 99 డేస్ యాక్షన్ ప్లేన్ – ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సారంగాపూర్ మండలశీ రేచపల్లీ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీలకు ( ఈ జి ఎస్ ) మహిళ సాధికారత సిబ్బంది మహిళల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళల భద్రత హక్కులు సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు,మహిళా సాధికారత గురించి ముఖ్యంగా బేటి బచావో బేటి పడ వో ఆడపిల్లల విద్య ప్రాముఖ్యత గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అంశాలు మొబైల్ అడిక్ట్ సోషియల్ మీడియా దుష్ప్రభావాలు మహిళా రక్షణ చట్టాలపై వివరించారు, బలాలు రక్షణ కు సంబంధించిన పోక్సో చట్టం గురించి హెల్ప్ లైన్ నెంబర్స్ 100–పోలీస్ హెల్త్ లైన్ 181– సఖి కేంద్రం 1098– చైల్డ్ హెల్ప్ లైన్ 1930– సైబర్ క్రైమ్ 14567– వయో వృద్ధుల హెల్ప్ లైన్ 144416– డ్రగ్స్ అడిక్ట్ గురించి తెలిపారు. మిషన్ వాస్త్యల్య స్కీమ్ గురించి,అడాప్షన్ దత్తత గురించి చట్టం గురించి వివరించారు మరియు మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అందుబాటులో ఉన్న పలు ఫైనాన్సియల్ స్కీమ్స్ గురించి మరియు పని ప్రదేశం లో లైంగిక వేధింపు ల చట్టం పోష్ ఆక్ట్ చట్టం గురించి వివరించారు. మహిళల అభివృద్ధి,భద్రత స్వయం సాధికారత లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని మహిళా సాధికారత కేంద్రం బృందం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, ఫైనాన్సియల్ లిటరసీ హేమశ్రీ వివరించారు. రేచపల్లి సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఫకీర్ నాయక్ తండ రోడ్డు నిర్మాణానికి 15 లక్షల నిధులు మంజూరు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 19**

నిర్మల్ జిల్లా ఈరోజు కుబీర్ మండలం లోనీ సిరిపెల్లి గ్రామపంచాయతీ,ఫకీర్ నాయక్ తండ3లో,గ్రామంలో మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా,15 లక్షలతో,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు,గౌరవనీయులు, నారాయణరావు పటేల్ నిధులు మంజూరు చేయించారు.ఈరోజు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో,సిరిపెల్లి సర్పంచ్ క్రాంతి రాజ్ చవాన్, భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి.పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో. నిర్మల్ జిల్లా జనరల్ సెక్రెటరీ,బంకబాబు,కుబీర్ మండల అధ్యక్షులు. బసిరుద్దీన్, కుబీర్ మండల జనరల్ సెక్రెటరీ,పి.శివాజీ పిరితోపాటు.చోండి సర్పంచ్ క్రాంతి రాజ్,జుముడా సర్పంచ్ గోండ్ సారా సర్పంచ్, భోజర బెల్గాం తండా, సర్పంచ్, గోకుల్, జంగం సర్పంచ్. సంజు, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ,లైఫ్ స్కిల్స్ పై ఉచిత శిక్షణ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 18**

బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఏఐ, లైఫ్ స్కిల్స్ పై నాలుగు రోజుల ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం రవి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో ఈ నాలుగు రోజుల శిక్షణను మే 27 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.18 నుండి 30 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న అభ్యర్థులు అర్హులు. అభ్యర్థుల విద్యార్హతలు ఏదైనా ఇంటర్/డిప్లమా, డిగ్రీ కలిగిన వారు అర్హులు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 19 నుండి 26 వ తేది సాయంత్రం 5 గంటల లోపు పని దినాలలో బీసీ స్టడీ సర్కిల్, కరీంనగర్ కార్యాలయంలో ఆఫ్ లైన్ లో(నేరుగా) దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు సమయంలో స్టడీ సర్టిఫికెట్స్, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, ఆధార్ కార్డు పత్రాలను మరియు (02) పాస్ పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. ఈ శిక్షణకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 08782–268686 ను సంప్రదించాలని ఆయన కోరారు.



## పాముకాటుకు గురైన ఉపాధిహామీ కూలీని పరామర్శించిన నాయకులు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 18**

లిగార్ల: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురై చికిత్స పొందుతున్న ముత్తితండా గ్రామానికి చెందిన ఉపాధి కూలీ 'బానోత్ సెట్ రాం'ను పరామర్శిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయకులు పరామర్శించారు. బాధితుడు సెట్ రాం ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ హనుమంతు రావును అడిగి తెలుసుకున్నారు. పాముకాటుకు గురైన ఉపాధి కూలీ సెట్ రాశీ ను పరామర్శించి, మన ధైర్యంతో ఉండాలని సూచించారు.బాధితుడు కోలుకునేంత వరకు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. బాధితుడుని పరామర్శించిన వారిలో సిపిఎం నాయకులు టీ నాగేశ్వరావు, తదితరులు ఉన్నారు



## పాముకాటుకు గురైన ఉపాధిహామీ కూలీని పరామర్శించిన నాయకులు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 18**

గార్ల: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురై చికిత్స పొందుతున్న ముత్తితండా గ్రామానికి చెందిన ఉపాధి కూలీ 'బానోత్ సెట్ రాం'ను పరామర్శిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయకులు పరామర్శించారు. బాధితుడు సెట్ రాం ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ హనుమంతు రావును అడిగి తెలుసుకున్నారు. పాముకాటుకు గురైన ఉపాధి కూలీ సెట్ రాశీ ను పరామర్శించి, మన ధైర్యంతో ఉండాలని సూచించారు. బాధితుడు కోలుకునేంత వరకు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. బాధితుడుని పరామర్శించిన వారిలో సిపిఎం నాయకులు టీ నాగేశ్వరావు ఉన్నారు.



## ఎప్‌సెట్‌లో ప్రతిభ చాటిన అనాథ విద్యార్థినికి భూక్యా జాన్సన్ నాయక్ అభినందనలు

**ఖానాపూర్, మే 18(ప్రజా తీర్పు ప్రతినిధి):**

ఎప్‌సెట్‌లో అద్భుత ప్రతిభ కనబర్చిన ఖానాపూర్ పట్టణానికి చెందిన విద్యార్థిని తోకల ముత్తవ్వ (సుప్రియ)ను బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఘనంగా సన్మానించారు. ఖానాపూర్‌లోని ఎంజేపీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ముత్తవ్వ, ఎప్‌సెట్‌లో 2047 ర్యాంక్ సాధించి ప్రతిభను చాటింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె తల్లిదండ్రులు లేకపోయినా, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ పట్టుదలతో చదివి ఈ విజయాన్ని సాధించడం గొప్ప విషయమని జాన్సన్ నాయక్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యే జీవితాన్ని మార్చే శక్తి అని, కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితులనైనా జయించవచ్చని ముత్తవ్వ నిరూపించిందన్నారు. ఆమె సాధించిన విజయం ఖానాపూర్ ప్రాంతానికే గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ముత్తవ్వ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆమె ఉన్నత విద్యకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొక్కుల ప్రదీప్, శనిగారపు శ్రవణ్, సంతోష్, ప్రణీత్ పాల్గొన్నారు.



## విద్యుత్, రోడ్డు సౌకర్యాల కోసం గిరిజనుల ఆందోళన

**ఖానాపూర్,మే 18(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా కడం మండలంలోని ఉడుంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల మిద్ది చింత గ్రామానికి గత 70 ఏళ్లుగా విద్యుత్, రోడ్డు సౌకర్యాలు లేవని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సునారకారి రాజేష్ తెలిపారు. సోమవారం సుమారు 50 మంది గ్రామస్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 50 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయని, ఐటీడీఏ ద్వారా సోలార్ విద్యుత్ ఇచ్చినా గాలి, వర్షాల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పీఎం జన్‌జాతి పథకం కింద విద్యుత్ మంజూరైనా, ఫారెస్ట్ శాఖ ఎన్‌వోసీ లేక పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. వెంటనే అనుమతులు ఇచ్చి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గిరిజన మహిళలు, సీపీఐఎంఎల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో కోతులకు అరటిపండ్ల పంపిణీ

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే 18**



తీవ్ర ఎండల కారణంగా అడవులు, గ్రామ పరిసర ప్రాంతాల్లో ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్న కోతులకు మానవతా దృక్పథంతో బంగారు దీపక్ అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ మాట్లాడుతూ, వేసవి కాలంలో నీరు మరియు ఆహారం లేక అడవి జంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. మనుషు లందరూ మూగజీవాల పట్ల దయ, కరుణ చూపించాలని, వీలైనంత వరకు నీరు మరియు ఆహారం అందించాలని కోరారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ అత్యవసర సమావేశం

- పాల్గొన్న మంత్రి పొన్నం, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 18**



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అధ్యక్షతన సోమవారం డిసిసి కార్యాలయంలో జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్న కుమార్ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు జిల్లాకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. సమావేశంలో భాగంగా ప్రధానంగా వరి ధాన్యం కొనుగోలు, కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన సర్, మంచినీటి సమస్య తదితర అంశాలపై చర్చించడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా వరి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ నేతలు క్రియాశీలకంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐకెపి సెంటర్ల వద్ద తాలు, తప్పా పేరుతో తరుగు లేకుండా కొనుగోలు జరిగేలా కాంగ్రెస్ శ్రేణులు పర్యవేక్షించాలని, రైస్ మిల్లర్లు, దళారుల మోసాలను అరికట్టడంలో చొరవ చూపడంతో పాటు జిపిఎస్ విధానం వల్ల లారీల కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులను స్థానిక శాసనసభ్యులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కో-ఆర్డినేటర్లు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎస్ఐఆర్ పేరుతో సెక్యులర్ ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని, ప్రజలు తమ ఓటు విషయంలో జాగ్రత్తగా ఉండాలి పేర్కొన్నారు. పీసీసీ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బిఎల్ఏ-2 (బూత్ లెవెల్ ఏజెంట్)ల నియామకం వెంటనే పూర్తి చేసి, నియమించిన బీఎల్ఏల పేర్లను ప్రతి నియోజకవర్గం నుండి డిసిసి ద్వారా జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని అన్నారు. బీఎల్ఏల ద్వారా స్థానికంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహాయం చేయాలని ఆదేశించారు. వేసవిలో అధిక ఎండల ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం, పార్టీ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఇప్పటికే ఆదేశించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గాల వారీగా తాగునీటి సమస్యపై కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ప్రజలు, మూగజీవుల కోసం ముఖ్య కూడళ్లు, బస్టాండ్లు, ఆసుపత్రుల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పార్టీ శ్రేణులకు సూచించడం జరిగింది. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యులు అంజన కుమార్ మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల నియామకంలో పార్టీలో మొదటి నుండి క్రియాశీలంగా పని చేస్తున్న వారికి గుర్తింపు , పదవులు ఇవ్వాలని కోరారు. పార్టీ పదవుల నియామకంలో పార్టీ నిర్ణయించిన విధంగా కనీసం మూడు సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతున్న వారికి అవకాశం కల్పించాలనే అంశాన్ని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్ కోడూరు సత్యనారాయణ గౌడ్ హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు పీసీసీ ప్రధాన కార్యదర్శి రెహమత్ హుస్సేన్ అనుబంధ సంఘాల అధ్యక్షులు కర్ర సత్య ప్రసన్నారెడ్డి ఎండి తాజుద్దీన్ పులి ఆంజనేయులు గౌడ్ బోనాల శ్రీనివాస్ మడుపు మోహన్ మాజీ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ కార్పొరేటర్లు వరాల నరసింగం ఆకుల నందిని ఉదయ్ టేల భూమయ్య నాయకులు కంకణాల అనిల్ కుమార్ ఎస్ఏ మోసీన్ అహ్మద్ అలీ అబ్దుల్ రెహమాన్ వీర దేవేందర్ పటేల్ పెంట శేఖర్ గూడెపు సారంగ్ పాణి తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ మందుల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలి

**ఖానాపూర్,మే 18(ప్రజా తీర్పు ప్రతినిధి)**

:దేశవ్యాప్తంగా ఈ నెల 20న(బుధవారం) నిర్వహించనున్న మెడికల్ షాపుల బంద్‌కు మద్దతుగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం తహసీల్దార్ సుజాతకు మెమోరాండం సమర్పించారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకు ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న భారీ డిస్కౌంట్లను నియంత్రించాలని, నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలని ప్రధాన డిమాండ్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ అజయ్ బాబు కి, ఎస్ఐ రాహుల్ గైక్వాడ్, కమిషనర్ సుందర్ సింగ్‌తో పాటు హాస్పిటల్ అసోసియేషన్ ప్రతినిధులకు కూడా మెమోరాండం అందజేశారు. బంద్ రోజున అత్యవసర సేవలు మినహా మెడికల్ షాపులు మూసివేస్తామని, ప్రజలు సహకరించాలని సంఘ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఓ పెంబి మండల కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రాము, ప్రధాన కార్యదర్శి ఎస్. ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు బుడికే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కామోజీ శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు రామ్ వంశీ, సింగం వెంకటేష్, ముఖ్య సలహాదారులు విశ్వనాథుల చంద్రశేఖర్, మెడికల్ షాప్ సభ్యులు, బుడికే మణికంఠ, నవీన్, కార్తీక్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి లో ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలి. (తుంగతుర్తి రవి)

**మేడిప,ల్లి మే 18:( ప్రజాతీర్పు )**

మేడిపల్లి, పీర్జాదిగూడ పరిధిలోని పలు తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ లికాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ ఎం డబ్ల్యూ ఎస్,ఎస్ బి ) జనరల్ మేనేజర్ (జీఎం ) సంతోష్ కుమార్ కి మరియు డీజీమ్ సరిత కి ఉప్పల్ జోన్ హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ..మేడిపల్లి మరియు పీర్జాదిగూడ డివిజన్లలోని ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వినతిపత్రంలో ప్రధాన సమస్యలైన మేడిపల్లిలో ఉన్న రెండు భారీ రిజర్వాయర్ ట్యాంకులను పూర్తిగా నింపి, ప్రతి ఇంటికీ నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని,?మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో జరుగుతున్న నీటి లీకేజీలను అరికట్టాలని, కాలం చెల్లిన పాత పైప్‌లైన్ల స్థానంలో నూతన పైప్‌లైన్లను రీప్లేస్ చేయాలని కోరారు.?తాగునీటి సౌకర్యం లేని పలు కాలనీలను గుర్తించి, అక్కడ కొత్తగా తాగునీటి పైప్‌లైన్లను ఏర్పాటు చేయాలని జీఎం గారిని కోరారు. ఈ కార్యక్రమం లో సోమయ్య, బర్రె నాగరాజు,పద్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గజ్జ కట్టి ప్రజలను చైతన్యపరచిన తోటకూర సైదయ్య

- సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి
- కొత్త కాలనీ అభివృద్ధిలో సైదయ్యది కీలక పాత్ర
- పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు యర్రం శెట్టి వెంకట రామారావు
- ఘనంగా తోటకూర సైదయ్య 23వ వర్ధంతి సభ

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)మే18**

ప్రజా సమస్యలపై గజ్జ కట్టి ప్రజల్ని మేల్కొలిపి ఉద్యమాల బాట పట్టించిన కళాకారుడు కామ్రేడ్ తోటకూర సైదయ్య అని సిపిఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సోమవారం పట్టణంలో 14వ వార్డు కొత్త కాలనీలో సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన తోటకూర సైదయ్య 23వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. నాటి చంద్రబాబు నాయుడు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ భుజాన గొంగళి వేసి కాళ్లకు గజ్జ కట్టి గ్రామ గ్రామాన కళారూపాలను తోటకూర సైదయ్య నాయకత్వంలో కళారూపాలు ప్రదర్శించారని అన్నారు. ఏజెన్సీ గద్దర్ అని కీర్తించబడ్డ సైదయ్య లేని రోడ్డు ప్రజానాట్యమండలికి తీరనిదని అన్నారు. ఒకే దేశం ఒకే మతం అనే నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని గడ్డం స్వామి ఆరోపించారు. సర్ పేరుతో దేశంలో అనేక రాష్ట్రాలలో మైనార్టీ ఓట్లను తొలగించిన మోడీ తెలంగాణలో సైతం ఓట్లను తొలగించే కుట్రలు ప్రారంభిస్తున్నారని ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఇందిరమ్మ రెండో విడతలోనైనా నిజమేనా అర్హులకు ఇల్లు మంజూరు చేయాలని గడ్డం స్వామి డిమాండ్ చేశారు.



**కొత్త కాలనీ అభివృద్ధిలో సైదయ్య పోరాటాలు మరువలేనివి: యర్రం శెట్టి వెంకట రామారావు**

అశోక్ నగర్ కొత్త కాలనీ ఏర్పడ్డ ప్రారంభంలో కనీస మౌలిక సదుపాయాల కోసం సైదయ్య అనేక పోరాట నిర్వహించారని ఎర్రం శెట్టి వెంకట రామారావు అన్నారు. కనీస సౌకర్యాలు కూడా లేని ఆ రోజులలో తోటకూర సైదయ్య పోడుతూరి పెద్దరాజు వంటి సిపిఐ ఎం నాయకులు చేసిన పోరాటం ఫలితంగానే కాలనీకి రహదారులు విద్యుత్ సౌకర్యం కలిగిందని అన్నారు. ఓవైపు ప్రజా కళాకారుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మరోవైపు కాలనీ అభివృద్ధి కోసం సైదయ్య కృషి చేశారని అన్నారు. దేశంలో రాష్ట్రంలో నేటి రాజకీయాలను చూస్తుంటే ఈ దేశం ఎటువైపు వెళుతుందో అర్థం కాని పరిస్థితిలనుకుంటుందని అన్నారు. ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితుని కాపాడేందుకు కేంద్ర మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం పోరాడుతున్నారంటే దేశంలో ఆడపిల్లల రక్షణ ఏ పరిస్థితులలో ఉందో స్పష్టమవుతుందని వెంకట్రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ అమెరికా అధ్యక్షుడికి బానిసగా మారి రష్యా నుండి గ్యాస్ చమురు దిగుమతి చేసుకోకుండా ఈరోజు దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని ఆరోపించారు. మోడీ మాత్రం గంటకు పదివేల లీటర్ల ఇంధనం ఖర్చయ్యే విమానంలో పయనిస్తూ ప్రజలను మాత్రం పొదుపు చేయాలనటం ఎంతవరకు సబబు అని అన్నారు. దేశంలో రాష్ట్రంలో పెరిగిపోతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాల నిర్ణయించుటమే తోటకూర సైదయ్య కి ఇచ్చేనిజమైన నివాళి అని అన్నారు. పింఛన్లు మంజూరు కాక నాలుగేళ్లుగా వృద్ధులు వితంతువులు ఎదురుచూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొత్త ఆసరా పెన్షన్ లను మంజూరు చేయాలని వెంకట్రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ కొరడా శ్రీనివాస్ అజయ్ కుమార్ శాఖ కార్యదర్శులు గోవర్ధన ఝాన్సీ ఎర్రంశెట్టి పూర్ణిమ డివైఎఫ్ఐ కార్యదర్శి సతీష్ బాబు సీనియర్ నాయకులు ఎర్రం శెట్టి సత్యవతి బొట్టు ఆదిలక్ష్మి జానకమ్మ సుశీల లంబ రవణ సైదయ్య కుటుంబ సభ్యులు సందీప్ ప్రియా జయసాగర్ శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొని సైదయ్య స్థూపం వద్ద నివాళులర్పించారు.

# ఎరువుల వినియోగం పై రైతులకు అవగాహన సదస్సు

(పొనకంటి ఉపేందర్ రావు
ప్రజాతీర్పు టేకులపల్లి) మే 18



టేకులపల్లి :కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలోని నైన్త్ మైల్ తండా మరియు సాయన్న పేట గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్, సకశేరుకాలు చీడపీడల యజమాన్యం విభాగం వారి సహకారంతో పంట పొలాల్లో అడవి పందుల బెడద మరియు కోతుల బెడద నుంచి పంటను రక్షించుకోవడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. సునీత దేవి, సీనియర్ శాస్త్రవేత్త రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన ఉపప్రణాళిక పథకంలో భాగంగా ఎంపిక చేసిన 20మంది రైతులకు కోతుల బెడద నుంచి కాపాడటానికి మంకీ గన్స్ ఇస్తున్నామని, వీటిని రైతులు సక్రమంగా వాడుకొని కూరగాయపంటలను వరి పొలాలను మొక్కజొన్న పంటలను కోతులు మరియు అడవి పందుల బెడద నుంచి కాపాడుకోవచ్చని సూచించారు. వీటిని సక్రమంగా వినియోగించుకుంటే రానున్న రోజుల్లో పెద్ద మొత్తంలో రైతులకు వీటిని అందించడానికి ముందుకు వస్తామని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కృషిజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. టి. భారత్ మాట్లాడుతూ రైతులు గత కొన్ని సంవత్సరాలుగా పంటలను పండించే క్రమంలో కోతుల వలన అదే విధంగా అడవి పందుల బెడద వలన చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి తీసుకురావడం ద్వారా ఈ రోజున మంకీ గన్స్ మరియు అడవి పందుల వలలు పంపిణీ కొరకు నైన్త్ మైల్ తండా మరియు సాయన్నపేట గ్రామాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని తెలియపరిచారు. అదేవిధంగా రైతులు పంటలలో దిగుబడిని ఎక్కువ పొందాలని ఆశతో మోతాదుకు మించి ఎరువులను వాడుకుంటున్నారని తద్వారా భూసారం తగ్గిపోతుంది అని కూడా రైతులకు తెలియపరచడం జరిగినది. డా. శ్రీనివాస్ రెడ్డి, శాస్త్రవేత్త, చీడపీడల విభాగం మాట్లాడుతూ మంకీ గన్స్ ను ఎలా ఉపయోగించుకోవాలో డెమో ద్వారా రైతులకు సూచించారు. అదేవిధంగా ఈ గ్రామాల్లోని ఇద్దరు చొప్పున రైతులకు అడవి పందులు బెడద నుంచి పంటలను రక్షించుకోవడానికి వలన కూడా అందివ్వడం జరిగింది దానిని కూడా ఎలా ఉపయోగించుకోవాలి సూచించారు. ఉద్యాన శాస్త్రవేత్త బి శివ మాట్లాడుతూ మంకీ గన్స్ ముఖ్యంగా కూరగాయ పంటలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియపరచి రానున్న రోజుల్లో వీటి యొక్క ఉపయోగాన్ని మరింతగా విస్తృత పరుస్తామని రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో అన్నపూర్ణ గమాట్లాడుతూ రైతులు కెవికె భద్రాద్రి కొత్తగూడెం వారు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకొని పంటలు నష్టాల బారిన పడకుండా రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 60 మంది అభ్యుదయ మరియు మహిళ రైతులు పాల్గొన్నారు.



## ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి ఆశ వర్కర్ల డిమాండ్

(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 18

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ గారి నివాసంలో ఆశ వర్కర్లు తమ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని పవార్ రామారావు పటేల్ కు,వినతి పత్రం సమర్పించడం జరిగింది.అనంతరం స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ,ఆశా వర్కర్లు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని,తెలిపారు. వారికి ప్రతి నెల వేతనాలు వెంటనే విడుదల,చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది.దీనిపైన ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకొని ఆశ వర్కర్లకు ఆదుకోవాలని, ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాపెల్లి గంగన్న ను సన్మానించిన మున్నారుకాపు కుల సంఘం

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే 18

జగిత్యాల జిల్లా పార్టీలకు అతీతంగా గొల్లపెల్లి మండల కేంద్రం లోని మున్నారుకాపు సంఘభవనం లో రాపల్లి గంగన్న ని సన్మానించిన కుల సంఘం గొల్లపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఒక మున్నూరు కాపును నియమించినందుకు మా కుల బంధావుల అందరికి ఎంతో సంతోషం గా ఉందని ఆ సంతోషం ఇలా జరుపుకుంటున్నాం అని సంఘం పెద్దలు అన్నారు ఈ కార్యక్రమం లో గొల్లపల్లి మున్నూరుకాపు సంఘ టౌన్ ప్రెసిడెంట్ కట్ట మహేష్. గ్రామ ఉప సర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి. సంఘం గౌరవ అధ్యక్షులు గంగుల రవీందర్. వైస్ ప్రెసిడెంట్ పడాల సత్యం. జనరల్ సెక్రటరీ బోనగిరి పవన్ కుమార్. న్యాయవాది పడాల సుదర్శన్. మాజీ ప్రెసిడెంట్ పడాల జలందర్. మాజీ గౌరవ అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి.గ్రామ మహిళ వార్డు సభ్యులు బోనగిరి సౌమ్య. బీమా జమున సంఘం సభ్యులు మాజీ అధ్యక్షులు లక్కాకుల సంజీవ్. అప్పల మధు. కట్ట రవి. లక్కాకుల జీవన్.బోనగిరి అరుణ్ కుమార్ పాల్గొన్నారు



## ప్రమాదం లో గాయపడిన ఇద్దరు వ్యక్తులను పారమర్శించిన కటారి చంద్ర శేఖర్ రావు

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 18

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన కచు మల్లయ్య ఇటీవల లారీ ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి. అలాగే సిరికొండ వెంకటేష్ ఇటీవల ప్రమాదం లో గాయ పడగా వెంకటేష్ ఇంటికి వెళ్లి ఆయనని కూడ పరామర్శించిన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్. మండల మాజీ జెడ్పిటిసి కటారి చంద్రశేఖర్ రావు,అయన వెంట గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లి గంగన్న గొల్లపెల్లి గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్ట లక్ష్మణరావు వార్డు సభ్యులు గంగధర నరేష్ చెవుల మద్ది మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది చిర్ర దిలీప్ మండల కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి నరసింహారెడ్డి రఘుపతి గౌడ్ నవీన్ కృష్ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లి గంగన్న ,ప్రధాన కార్యదర్శి రంగదామునపల్లి సర్పంచ్ జేల్లా అఖిల అనిల్ గొల్లపెల్లి వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.



## హత్య కేసులో సంచలన తీర్పు

- పది మంది నిందుతులకు యావజ్జీవకారాగార(జీవిత ఖైదు) శిక్ష
- నేరం చేస్తే శిక్షలు తప్పవు,శిక్షలతోనే సమాజంలో మార్పు.
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

(చింతలపల్లివేణు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) మే 18

బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన హత్య కేసులో పది(10) మంది నిందుతులకు యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష,ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమాన విధించినట్లు సోమవారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధానన్యాయమూర్తి నీరజ గారు కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. లినిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు. కేసు వివరాలు.... బోయినపల్లి మండలం స్థంబంపల్లి గ్రామానికి చెందిన తునికి లక్ష్మీనారాయణకి ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు అయినటువంటి మహేష్ అదే గ్రామానికి చెందిన బొంగానీ పరిశరాములు యొక్క కూతురు ఒకరికొకరు ప్రేమించుకున్నారు.ఇట్టి విషయం నచ్చని అమ్మాయి వాళ్ళ కుటుంబ సభ్యులు మరియు బంధువులు( పది మంది) కలిసి అబ్బాయి వల్ల ఇంటి మీదకి గొడవకి పోయి అబ్బాయి కుటుంబ సభ్యులను కట్టెలతో రాడ్ లతో మరియు చేతులతో కొట్టగా అబ్బాయి తండ్రి అయినటువంటి తునికి లక్ష్మీనారాయణకి బాగా గాయాలు అయ్యి చనిపోయాడు.ఇట్టి కేసులో మృతిని భార్య అయిన తునికి విజయ పిర్యాదు మేరకు బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పది మంది నిందుతులను రిమాండ్ కి తరలించారు. అప్పటి వేములవాడ రూరల్ సీఐ నవీన్ కుమార్ గారు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా,ఈకేసు విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సరేష్ కుమార్ , రాజేంద్ర ప్రసాద్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 20 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ గారు వాదించారు.శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో 10 మంది నిందుతులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్, అప్పటి ,ప్రస్తుత సి.ఐ లు నవీన్ కుమార్, శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, బోయినపల్లి ఎస్ ఐ రమాకాంత్,కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,కోర్టు కానిస్టేబుల్ సరేష్ , రాజేంద్ర ప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## మోత్కుపల్లికి ఘన సన్మానం

గోదావరిఖని, మే 18 ( ప్రజాతీర్పు)

మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్‌లో నిర్వహించిన మహాసభలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు గారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా సహ-సమన్వయకర్త పెగడపల్లి భవాని నారాయణ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాదిగ సమాజ అభ్యున్నతికి మోత్కుపల్లి నరసింహులు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం ఆయన నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ పట్టణ గౌరవ అధ్యక్షుడు పుల్లూరి నాగభూషణం, పట్టణ అధ్యక్షుడు దొమ్మటి శేఖర్, ఈదునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 2కె రన్ ప్రారంభించిన ఎంపీడీవో సుభాషిని

గౌతమ్ పూర్ నుండి రుద్రంపూర్
ప్రగతి మైదానం వరకు టు కే రన్

(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా): మే18

ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా యువజనోత్సవ వారోత్సవాలు యూత్ వీక్ యోగ, ఏరోబిక్స్ 2 కే రస్ ప్రారంభం..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తేదీ 18 మేనుండి 23 మే వరకు జిల్లా మండల స్థాయిలలో యువజన వారోత్సవాలు యూత్ వీక్ అత్యంత ఘనంగా గౌతమ్ పూర్ నుండి ప్రారంబించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చించుపల్లి ఎంపీడీవో సుభాషిని టూ టౌన్ ఎస్ఐ కిషోర్ ఎం పి ఓ సంధ్య పాల్గొన్నారు.ప్రజా ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఫిట్ ఙ యాక్టివ్ తెలంగాణ అనే నినాదంతో యోగ, ఏరోబిక్స్ 2 కే మారథాన్ రన్ కార్యక్రమాన్ని గౌతమ్ పూర్ కాలనీ పంచాయతీ కార్యాలయం నుండి రుద్రంపూర్ సింగరేణి ప్రగతి వనం వరకు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ముందుగా జండా ఊపి ప్రారంభించిన ఎంపీడీవో సుభాషిని.ఈ కార్యక్రంలో డ్వాక్రా మహిళలు యూత్, క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఎంపీడీవో సుభాషిని టు టౌన్ ఎస్ఐ కిషోర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక శ్రమ ద్వారానే ఆరోగ్యం పొందడానికి అవకాశం ఉందని, ఆరోగ్య తెలంగాణ ఫిట్ ఫిట్ ఙ ఆక్టివ్ తెలంగాణ సాదన ధ్యేయంగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని క్రీడల ద్వారా చిన్న పిల్లల దగ్గర నుంచి అన్ని వయసుల వారు ఆరోగ్యం ఫిట్నెస్ కలిగి ఉండాలని అందరూ కుడా క్రీడలలో భాగస్వామిలవటం మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో గౌతంపూర్ ఉపసర్పంచ్ గంగారం రుద్రంపూర్ ఉపసర్పంచ్ తోటరాజు వివోఏ లు ఆశ వర్కర్లు అంగన్వాడీలు స్కూల్ టీచర్లు పంచాయతీ సెక్రటరీలు గౌతమ్ పూర్ ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ చెరుకుతోట సురేష్

మంథని, మే 18 (ప్రజాతీర్పు)

మంథని మండలం గుమ్మునూర్ గ్రామపంచాయితీలోని లక్ష్మీపూర్ రెడ్డి చెరువు సమీపంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ చెరుకుతోట సురేష్ ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని, ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను మరింత పెంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామ ప్రజలు కూడా సర్పంచ్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు.

# సొంత భూమి కబ్జా యత్నంపై కలెక్టర్‌కు బాధితురాలి ఫిర్యాదు

జమ్మికుంట మే 18 ప్రజాతీర్పు

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన గిరవేన కొమురమ్మ తన సొంత స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 3972/2025కు సంబంధించిన తన సొంత భూమిలో ఆత్మకూరు రాజయ్యతో పాటు అతని కుటుంబ సభ్యులు అక్రమంగా ప్రవేశించి గోడ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సహకారంతో ఈ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తెలిపారు. ఈ వివాదంపై తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, హుజూరాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఐఏ నెం.7605/2026, ఓఎస్ నెం.950/2026 కేసుల్లో తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసిందని పేర్కొన్నారు. అయినప్పటికీ కోర్టు ఉత్తర్వులను



పట్టించుకోకుండా ప్రత్యర్థులు గోడ నిర్మాణాన్ని కొనసాగిస్తూ తమ కుటుంబాన్ని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులకు కోర్టు ఉత్తర్వులు సమర్పించినప్పటికీ సరైన రక్షణ కల్పించడం లేదని, తప్పుడు కేసులతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తమకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ, అక్రమ నిర్మాణాన్ని తొలగించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

- కాసర్ల రాజు జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం
- 202 యూనిట్ల రక్తం సేకరణ

**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 18:**

"రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానం" అని శ్రీమాతా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో సంస్థ డైరెక్టర్ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాసర్ల రాజు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, క్యాన్సర్, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తదానం ఎంతో అవసరమని తెలిపారు. 18 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం వల్ల శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి మెరుగుపడటంతో పాటు గుండె సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గుతుందని పేర్కొన్నారు. యువత రక్తదానంపై ఉన్న అపోహలను వీడి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీమాతా డెవలపర్స్ కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. రక్తదానం చేసిన దాతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. శిబిరంలో సేకరించిన 202 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ రంగ బ్లడ్ బ్యాంక్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుజ్జుల కుమార్, నాయకులు పుల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, జగన్, జెట్టి శ్రీనివాస్, సంస్థ సీఎంఓ, డైరెక్టర్లు కోట మల్లేష్, బొడ్డు సుమన్, బొడ్డుపల్లి రవి, డాక్టర్ శ్రీనివాస్, పరశురామ్ గౌడ్, బండ రాజన్న, కొమిరిశెట్టి శ్రీనివాస్, గడ్డం శ్యామ్ కుమార్ గౌడ్, సంతోష్, రమేష్, శ్రీధర్, సంపత్, విజయ్, శ్రీను, మేఘన, శ్రీజ, అనయ ఫౌండేషన్ ప్రతినిధి ఆకుల నవీన్, టీఎక్స్ హాస్పిటల్ ప్రతినిధులు, పెద్దపల్లి, గోదావరిఖని బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు వెంకటేష్, వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టాలి

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు, పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 18:**

జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో మరుగుదొడ్ల మరమ్మత్తులను విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ సూచనల మేరకు ఇంధన వినియోగాన్ని తగ్గించి ప్రభుత్వ రవాణా వ్యవస్థను ప్రోత్సహించే ఉద్దేశంతో బీజేపీ నాయకులు టీఎస్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ జిల్లాలోని అనేక గురుకుల పాఠశాలల్లో మరుగుదొడ్లు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా బాలికలు పరిశుభ్రత సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని గురుకులాల్లో మరుగుదొడ్ల మరమ్మత్తులు పూర్తి చేయడంతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు మెరుగు నరేష్ గౌడ్, బోడకుంట సుభాష్, ఊరగొండ అపర్ణ, పాకాల నరసింహారెడ్డి, కోడూరి రమేష్, ఏరుకొండ తిరుపతి, కొమిరే లక్ష్మణ్, మీస వికాస్, శిలారపు కళ్యాణ్, గన్న శ్రీనివాస్, కొట్టే నరేష్ పాల్గొన్నారు.



# వన్ ఇంక్లైన్ అండర్ బ్రిడ్జి రోడ్డు దుస్థితి

- చెత్త కుప్పలు, బురద నీటితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఐ నేత రమేశ్ కుమార్ డిమాండ్

**గోదావరిఖని , మే 18: (ప్రజాతీర్పు)**

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు అధ్వాన్నంగా మారిందని, రోడ్డు పై పారుతున్న నీటిని అరికట్టి చెత్త కుప్పలను తొలగించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రోడ్డు పక్కనే చెత్త కుప్పలు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపించి వాహనదారులు, ప్రజలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా యైటింక్లైన్ కాలనీకి వెళ్లే తాగునీటి పైప్‌లైన్ లీకేజీ కారణంగా గ్యాలన్ల కొద్దీ నీరు వృథాగా పోతూ రోడ్డు మొత్తం బురదమయంగా మారిందన్నారు. నిత్యం ఈ మార్గం గుండా విధులకు వెళ్లే కార్మికులు, ఉద్యోగులతో పాటు జనగామ, సుందిళ్ల, ముస్త్యాల ప్రాంతాలకు చెందిన ప్రజలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లలో ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రోడ్డు పై నిల్వ ఉన్న బురద నీరు వాహనాలపై చిమ్మడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని అన్నారు. రోడ్డు పక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పైప్‌లైన్ లీకేజీని అరికట్టి రోడ్డు పై నీరు నిల్వ ఉండకుండా చూడాలని సింగరేణి యాజమాన్యం, ఆర్జీ-1 అధికారులు వెంటనే స్పందించాలని రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు.

# విపత్తులపై మాక్ డ్రిల్‌తో అప్రమత్తత

- ప్రాణ, ఆస్తి నష్టాల నివారణే లక్ష్యం
- నిర్మల్‌లో ఘనంగా విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్
- పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 18(ప్రజాతీర్పు ):**



ప్రకృతి విపత్తుల సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఏ), రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ పట్టణంలోని వైయస్సార్ కాలనీలో విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని అన్నారు. ఇలాంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా అధికారులు, సిబ్బంది అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ప్రజల్లో కూడా విపత్తుల పట్ల అవగాహన, అప్రమత్తత పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులను ఆయన అభినందించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా వరదలు ముంచెత్తినట్లుగా కృత్రిమ పరిస్థితులు సృష్టించి రక్షణ చర్యలను ప్రదర్శించారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను బోట్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించడం, బాధితులకు ప్రథమ చికిత్స అందించడం, అనంతరం ఆసుపత్రులకు తరలించడం వంటి చర్యలను అధికారులు ప్రత్యక్షంగా నిర్వహించారు. అలాగే పునరావాస కేంద్రాల్లో భోజన, వసతి సదుపాయాల కల్పన ప్రక్రియను కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ నూతన కమిటీ ఎంపిక

**జమ్మికుంట మే 18 ప్రజాతీర్పు**

జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొని జమ్మికుంట ప్రాంతానికి కాకుండా కరీంనగర్ జిల్లా నాటి ఆంధ్రప్రదేశ్, నేటి తెలంగాణ రాష్ట్రానికి అథ్లెటిక్స్ లో పథకాలు సాధించిన ఘనత జమ్మికుంట క్రీడాకారులదని కొనియాడారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అధ్యక్షులుగా రామ్ రాజబాబు, మార్కండేయ, దొడ్డ కుమారస్వామి, సలహాదారులుగా రమేష్ ఆర్ పి ఎఫ్ సంపత్ మారపల్లి మొగులయ్య రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, అధ్యక్షులుగా వోజ్జ.రాజు అంతర్జాతీయ క్రీడాకారులు అధ్యక్షులుగా రామ్ శ్రీనివాస్, ఎగిత అశోక్, డాక్టర్ అంబాల ప్రభాకర్, వంతడుపుల రఘు, ప్రధాన కార్యదర్శిగా గండికోట సమ్మయ్య, సహాయ కార్యదర్శులుగా బుర్ర కుమార్, కొలుగూరి సురేష్, కోశాధికారిగా తిరుపతి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా మాచర్ల రాజు, సమ్మయ్య గ్రౌండ్ కోచ్ లు కొలుగూరి నరేష్ కొయ్యడ సాయికృష్ణ ఎంపిక చేసుకోవడంజరిగింది.నూతనంగా ఎంపికైన జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు వోజ్జ రాజు ను, క్రీడాకారులు ఇవాళ జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీలో నిలిచి ఘన విజయం సాధించిన ఎగిత అశోక్, కొలుగూరి సురేష్, మాచర్ల రాజు, గ్రౌండ్ కోచ్ లు కొలుగూరి నరేష్, కొయ్యడ సాయి కృష్ణ లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి సన్మానం

## ఇల్లంతకుంట ఆలయ చైర్మెన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట మే 18 ప్రజాతీర్పు**

కరీంనగర్ ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై కరీంనగర్ కు మొదటి సారి వచ్చిన సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఇంకా మరెన్నో పదవులు అధిరోహించాలని మున్నూరు కాపు కుల ఐక్యత కోసం, వారి అభివృద్ధి కొరకు పాటుపడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సెక్రెటరీ, మేకమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్, తదితరులు పాల్గొన్నారు...



# హుస్నాబాద్‌లో మాక్సీవిజన్ ఆప్టికల్ ప్రారంభం

**హుస్నాబాద్ మే 18 ప్రజాతీర్పు**

హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్డులో మాక్సివిజన్ ఐ ఆప్టికల్ డాక్టర్. శరత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు నోముల బాలయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. అత్యాధునిక సౌకర్యాలతో ప్రారంభమైన ఐ ఆప్టికల్ లో ప్రతిరోజు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడతాయని, పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు కూడా చేయబడతాయని డాక్టర్ శరత్ తెలియజేశారు. కాబట్టి ఈ సదవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం రోజు సుమారు 80 మంది ఓపి చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో విజన్ సెంటర్ ఇన్చార్జి సాగర్, కంటి స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీదేవి, విజన్ సెంటర్ ఇన్చార్జి సాగర్, కమ్యూనిటీ కంటి హెల్త్ వర్కర్ రమాదేవి, సదానందం పాల్గొన్నారు. ప్రతి నెల రెండవ సోమవారం కంటి డాక్టర్ అందుబాటులో ఉంటారని ఈ సదవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.



# పింఛన్ లబ్ధిదారులకు ఆధార్ వెరిఫికేషన్ శిబిరం

**జమ్మికుంట మే 18 ప్రజాతీర్పు**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 18వ వార్డులో ప్రభుత్వం ఆదేశాల మేరకు పాతగా పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల ఆధార్ కార్డు ధృవీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి హనుమాన్ దేవాలయం పక్కన ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేసి, లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు.పింఛన్లు సక్రమంగా అందేందుకు మరియు అర్హులైన వారికే కొనసాగింపుగా అందించేందుకు ఈ వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుతాటి తిరుపతి, వార్డు ఆఫీసర్ రామారావు, మున్సిపాలిటీ సిబ్బంది శ్రీకాంత్ మరియు వార్డు సభ్యులు పాల్గొని లబ్ధిదారులకు సహకరించారు.అధికారులు మాట్లాడుతూ, ప్రతి లబ్ధిదారుడు తన ఆధార్ వివరాలను సరిచూసుకొని సమర్పించాలని సూచించారు. ఈ శిబిరం ద్వారా పారదర్శకత పెరగడంతో పాటు పింఛన్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

# గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి కృషి..

- పెగడపల్లి మండల రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు..
- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 18**



గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు సాధించి ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యాలు మెరుగు పరుస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం పెగడపల్లి మండలంలో పర్యటించిన మంత్రి అడ్లూరి పెగడపల్లి నుండి ఏడు మోటల పల్లె తండ వరకు రెండు కిలోమీటర్ల మేర రూ. 2కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని తండాల మీదుగా ప్రధాన రోడ్లకు అనుసంధానం చేస్తూ లింకు రోడ్లు నిర్మాణం చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని తండాల మీదుగా రోడ్ల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పెగడపల్లి నుండి ఏడు మోటలపల్లి తండా రోడ్డు నిర్మాణానికి స్థానిక రైతులు సహకరించాలని మంత్రి కోరారు. రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పగడపల్లి మండలంలోని రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. పెగడపల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో మంత్రి అడ్లూరు కూరగాయలు కొనుగోలు చేశారు. ధర్మారం, పెగడపల్లి మండలాల్లో సోమవారం పర్యటించిన మంత్రి కీచులాటపల్లిలో కూరగాయలు కొనుగోలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్యాబినెట్ హోదాలో ఉన్న మంత్రి తన వద్ద కూరగాయలు కొనుగోలు చేయడంతో సదరు మహిళా వ్యాపారి సంతోషం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పి ఆర్ ఈ ఈ లక్ష్మణ్ రావు డి ఈ అశ్విన్ ట్రైబల్ డి ఈ సంపత్ ఏ ఈ మాద్రి తఃశిల్దార్ నాజీమోద్దీన్ ఎంపీడీఓ శేషికుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్ సర్పంచ్ ఉప సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మంచిర్యాల : భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల నిందితుడు ఒకరు అరెస్టు, పరారిలో ఇద్దరు

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) మే18**




అరెస్ట్ కాబడిన నిందితుని వివరాలు :

1) పెనుకుల రవి ం/శీ రాజమల్లు వయసు 40 సం.లు , కులం:బోయ,వృత్తి :వ్యవసాయం,నివాసం : ఇప్పల బోగడ ,భీమారం గ్రామం స్వాధీనం చేసుకున్న విత్తనాలు :-316 కేజీల పత్తి విత్తనాలు రాత్రి 0800 గంటల ప్రాంతం లో భీమారం గ్రామం లోని ఇప్పల బొగుడ లోని ఒక వ్యక్తి తన ఇంట్లో ప్రభుత్వం చేత నిషేధిశీ చబడిన నకిలీ పత్తి విత్తనాలు కలిగి ఉన్నాడని నమ్మదగిన సమాచారం మేరకు భీమారం ఎస్సై రాజేందర్, మరియు మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ సుధాకర్ తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా అక్కడ అతని ఇంట్లో నకిలీ పత్తి విత్తనాలు కలిగిన 7 సంచులు గుర్తించారు. వెంటనే అతనిని పంచుల సమక్షం లో విచారించగా అతను తన వివరాలు పెనుకుల రవి ం/శీ రాజమల్లు వయసు 40 సం.లు ,కులం:బోయ,వృత్తి :వ్యవసాయం,నివాసం : ఇప్పల బోగడ ,భీమారం గ్రామం గా తెలిపినాడు అతనికి గత సంవత్సరం ూా2డూా3 లు పరిచయం కాగా వారు అతనికి పత్తి విత్తనాల గురిచి మరియు వాటిని రైతులకు అమ్మితే వచ్చే ఆదాయం మరియు లాభాల గురించి తెలుపగ అప్పటికే అతను ఆర్థిక ఇబ్బందులలో ఉండడం వలన అతను గత సంవత్సరం కొన్ని విత్తనాలను వారి వద్ద నుంచి కొని తెచ్చి రైతులకు ఎక్కువ ధరలకు అమ్మగా మంచి లాభం వచ్చినధి అదే క్రమం లో ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో కూడా నకిలీ విత్తనాలు వారి దగ్గర 1 ఎస్త్రకి 1500 రూపాయల చొప్పున కొని రైతులకు ఇవి మంచి రకానికి చెందిన విత్తనాలు అని వీటి వల్ల అధిక దిగుబడి వస్తుందని నమ్మించి మోసపూరిత మాటలు చెప్పి 1 కేజి కి 3000 రూపాయల చొప్పున అమ్మినాడు అప్పుడు అతనికి లాభం బాగా రావడం తో నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం చేసి తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యం తో కొన్నిరోజుల క్రితం150 కేజిల పత్తి విత్తనాలనుూా2 దగ్గర కొని ప్యాసింజర్ ఆటో లోఎవరికి అనుమానం రాకుండా 50 కేజి ల చొప్పున 3 సార్లు తెచ్చి అందులో కొంత రైతులకు అమ్మగా మిగిలిన వాటిని భీమారం లోని అతని ఇంట్లో నిలువ ఉంచినాడు . ఫోన్ ద్వారా సంప్రదించి 200 కేజి విత్తనాల కోసం అడ్వాన్స్ 80,000 రూపాయలు కట్టగా అతను ట్రాన్స్పోర్ట్ ద్వారా అయితే ఎవరికి అనుమానం రాదు అని చెప్పి పంపించగా , అవి అతనికి నిన్నటి రోజు అతనికి చేరగా వాటిని రైతులకు అమ్మలనే ఆలోచనతో సిద్ధంగా ఉంచగా మాకు సమాచారం అందగా పట్టుకున్నాము.వెంటనే అతడిని అదుపులోకి తీస్కొని అతని ఇంట్లో ఉన్న 7 సంచులాల్లో మొత్తం 316 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాదినపర్చుకోవడమైనది వీటి విలువ =ం,9,48,000/- ఉంటుంది ఈరోజు నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపర్చడం జరిగినది. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని అదే విధంగా ఈ విత్తనాలు వాడటం వల్ల పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలను వాడాలని అదేవిధంగా లైసెన్సు అనుమతి పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మందులను తీసుకొని రసీదును తప్పకుండా తీసుకోవాలని అన్నారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి ఈ నకిలీ విత్తనాల బారి నుండి మోసపోకుండా ఉండాలని మా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమాలను కూడా పెట్టడం జరుగుతుందన్నారు. అదేవిదంగా రవాణా ద్వార ఎవరైన చేరవేస్తే మరియు గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు గానీ అమ్ముతున్నట్లుగాని సమాచారం తెలిస్తే తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని మంచిర్యాల డీసీపీ తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలతో నకిలీ పత్తి విత్తనాలని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఏ .రాజేందర్ , ఎస్సై, భీమారం, పోలీస్ సిబ్బంది పి .మల్లయ్య, హెడ్ కానిస్టేబుల్, కానిస్తే బుళ్లు కె .రమేష్,న్ .మహేందర్,జయకృష్ణ,ఎన్ .అశోక్ మరియు హోమ్ గార్డ్స్ సదాశివ్ ,సంతోష్ మరియు శ్యామ్ లని అభినందించారు.ఈ కార్యక్రమంలోమంచెరియల్ డీసీపీ ఏ.భాస్కర్ ఐపీఎస్, జైపూర్ ఏసిపి ఏ. వెంకటేశ్వర్ , జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె .నవీన్ కుమర్ గార్లతో ఏ .సుధాకర్ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్, భీమారం ఎస్ ఐ ఏ .రాజేందర్ , జైపూర్ ఎస్సై ఎల్ .భూమేష్ పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంధన పొదుపుపై కందుల సంధ్యారాణి ప్రత్యేక దీక్ష

- బస్సులో ప్రయాణించి కలెక్టర్‌కు వినతిపత్రం
- మోదీ సూచనలు ప్రతి కుటుంబం ఆచరించాలని పిలుపు

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) మే 18:**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ఇంధన పొదుపు, మితవ్యయ సూచనలను ప్రజలు ఆచరణలో పెట్టాలని రామగుండం బీజేపీ నేత, తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని నుంచి పెద్దపల్లి వరకు టీఎస్ఆర్టీసీ బస్సులో ప్రయాణించి జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు ఇంధన వినియోగాన్ని తగ్గించి పొదుపు జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. మోదీ సూచనలు కేవలం మాటలు కాకుండా ప్రతి ఒక్కరి జీవనశైలిలో మార్పు తీసుకురావాలని అన్నారు. ప్రతి కుటుంబం ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని, ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే దేశ ప్రధాని సూచనలను పాటించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందేశం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి దేశ అభివృద్ధికి దోహదపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు మెరుగు నరేష్ గౌడ్, ఊరగొండ అపర్ణ, బోడకుంట సుభాష్, పాకాల నరసింహారెడ్డి, కోడూరి రమేష్, ఏరుకొండ తిరుపతి, కొమిరే లక్ష్మణ్, గన్న శ్రీనివాస్, కొట్టే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిష్పాక్షిక విచారణ కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ ను బర్తరఫ్ చేయాలి : మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్ మే 18 ప్రజా తీర్పు**



నిష్పాక్షిక విచారణ కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ ని భర్తను చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.... కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు ఫోక్సో కేసు పై నిష్పాక్షిక విచారణ కోసం బండి సంజయ్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి మోడీ బేటీ బచావో... బేటి పడావో నినాదం కేవలం నినాదానికి మాత్రమే పరిమితమైందని భారత దేశంలో మొట్టమొదటిసారి కేంద్రమంత్రి కొడుకు మీద లూకౌట్ నోటీస్ ఇచ్చే పరిస్థితి రావడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయకపోతే విచారణ సజావుగా సాగే పరిస్థితి కనబడడం లేదన్నారు. తప్పు చేసిన కొడుకును తొమ్మిది రోజులు మంత్రి బండి సంజయ్ దాచి పెట్టారని ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం తెలంగాణకే కాదు భారతదేశానికి అవమానకరం అన్నారు. మైనర్ బాలికకు అన్యాయం చేసింది కేంద్ర మంత్రి కొడుకైతే మైనర్ బాలిక తల్లిదండ్రులని భయభ్రాంతులకు గురి చేసింది స్వయంగా కేంద్ర మంత్రేనని చెప్పారు. ఇంతటి తీవ్రమైన కేసును నీరుగాడ్చే ప్రయత్నం చేసింది తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. హనీ ట్రాప్ అని మీడియాను మనీ ట్రాప్ పడేసి మీడియాను గొంతు నొక్కి వార్తలు రానీయకుండా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ చేశారని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిచో ఏ ఆడపిల్ల కూడా ధైర్యం చేయదని తన మీద ఏ అఘాయిత్యం జరిగినా ముందుకు వచ్చే ధైర్యం ఆడబిడ్డలు చేయరని అన్నారు. కేంద్ర మంత్రి ఎన్ని రకాలుగా బెదిరింపులు ఒత్తిళ్లు తెచ్చినప్పటికీ బాధిత బాలికకు తల్లి అండగా నిలబడి అదరకుండా బెదరకుండా ఉండడం ధైర్యానికి ప్రతీక అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి బండి సంజయ్ ఇద్దరు కుమ్మక్కై ఆ అమ్మాయికి అన్యాయం చేయాలనుకున్నప్పటికీ ఆ తల్లిదండ్రులు వెనుకడుగు వేయలేదు అన్నారు. వారికి అండగా పార్టీ నిలబడుతుందని, మహిళా నాయకత్వం మరియు మహిళా విభాగానికి కూడా అభినందనలు చెప్పాలన్నారు. ఈ విషయంలో మహిళ నాయకత్వం ముందుండి నిరసనలు తెలిపారని, పార్టీ జనరల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కొట్లాడారని విద్యార్థి సంఘాలు, సోషల్ మీడియా వారియర్స్ పోరాటం ఫలించింది అన్నారు. అందరు పోరాటం వల్ల ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి కనబడుతుందని, న్యాయవ్యవస్థపై కూడా పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు.



## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 18**

బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి,సత్వర న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పేర్కొన్నారు సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీ,కి అధికారులు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఆర్మ్ రిజర్వ్ సిబ్బంది నుండి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.తదుపరి స్టేషన్ పరిసరాలను,పరిశీలించి, స్టేషన్ రిసెప్షన్, సీసీటీఎన్ఎస్ సిబ్బంది మరియు ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, రౌడీషీటర్లు, అనుమానితుల వివరాలు మరియు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసుల రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది సమస్యలను కూడా సీపీ,అడిగి,తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,పోలీస్ స్టేషన్ పరిధిలో,పెట్రోలింగ్,వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ విజిబుల్ పోలీసింగ్ చేపట్టాలని సూచించారు.ప్రతి కానిస్టేబుల్‌కు కేటాయించిన కాలనీలు,గ్రామాలను సందర్శించి ప్రజలు, యువతతో మాట్లాడి శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని,సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని,సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చూడాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.కళాశాలలు, పాఠశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సీపీ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, బెల్లంపల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్బీనగర్‌లో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**గోదావరిఖని, మే 18,( ప్రజా తీర్పు):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం 41వ డివిజన్ ఎల్బీనగర్‌లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ ఫ్లోర్ లీడర్, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఆడబిడ్డల కోసం తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం అభినందనీయమన్నారు. మహిళల ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తోందని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని కోరారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, సీపీఐ నాయకులు రాణవేణి సుధీర్, పోతరాజు నాగరాజు, మెప్మా ఆర్పీలు స్వర్ణలత, భాగ్య, సరోజనతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని అదాని సిమెంట్ దేవపూర్ యూనియన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో టిసిఎల్ కార్మిక శాఖ అధికారికి వినతి పత్రం

**(వి,వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 18**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ఒరియెంట్ అదాని సిమెంట్ దేవాపూర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న లోడింగ్ కార్మికుల ఉద్యోగ భద్రత, శాశ్వత ఉద్యోగ హక్కుల పరిరక్షణ మరియు వారు నిర్వహిస్తున్న పనిని నిరంతర,పేరెన్నియల్ స్వభావం కలిగిన పనిగా గుర్తించి కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, యూనియన్ అధ్యక్షులు కొక్కిరాల సత్యపాల్ రావు నాయకత్వంలో ప్రస్తుత కార్మిక గుర్తింపు సంఘం అయిన ఒరియెంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రిజి. నెం. జు 2131 ఆధ్వర్యంలో లోడింగ్ నాయకులు మరియు యూనియన్ ప్రతినిధులు యాజమాన్యానికి, అలాగే ఆదిలాబాద్,డి,సి,ఎల్,కార్మిక శాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తున్నారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కొక్కిరాల సత్యపాల్ రావు మాట్లాడుతూ, లోడింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా సంస్థ ఉత్పత్తి వ్యవస్థలో కీలక భాగంగా నిరంతర సేవలు అందిస్తున్నప్పటికీ, ఇప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులుగానే కొనసాగించడం అన్యాయమని తెలిపారు. శాశ్వత స్వభావం కలిగిన పనులను కాంట్రాక్ట్ విధానంలో కొనసాగించడం కార్మిక చట్టాల ఆత్మకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఓ,ఎస్,హెచ్,డబ్ల్యూ, సి, కోడ్,2020 మరియు కాంట్రాక్టు లబోర్ రెగ్యులేషన్ అండ్ అబోలిషన్ూాష్, 1970 ప్రకారం లోడింగ్ పనిని పేరెన్నియల్ వర్క్ గా గుర్తించి, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి సంబంధిత కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ దేవాపూర్ యాజమాన్యానికి, అలాగే మంచిర్యాల మరియు రామగుండం కార్మిక శాఖ కార్యాలయాలకు ఇదివరకే వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.ఈరోజు ఆదిలాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ డీ,సీ,ఎల్,కి కూడా యూనియన్ ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీసీఎల్ యూనియన్ విన్నపాన్ని సానుకూలంగా స్వీకరించి, కార్మికుల సమస్యలను చట్టపరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకునే దిశగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. దీనితో లోడింగ్ కార్మికుల్లో ఆశాభావం నెలకొన్నదన్నారు. కార్మికుల ఉద్యోగ భద్రత, శాశ్వత ఉద్యోగ హక్కులు మరియు సంక్షేమ పరిరక్షణ కోసం యూనియన్ అధ్యక్షులు కొక్కిరాల సత్యపాల్ రావు, నాయకత్వంలో పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో మంత్రి పొన్నం విఫలం

- ధాన్యం కొనుగోళ్లపై కనీసం రివ్యూ చేయకపోవడం విడ్డూరం
- వడ్లు,మక్కలు, సన్ఫవర్ తక్షణమే కొనుగోలు చేయాలి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్

**హుస్నాబాద్ మే 18 ప్రజా తీర్పు**



నియోజకవర్గంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయించడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఘోరంగా విఫలమయ్యాడని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర పారాబాయిల్డ్ మిల్లుతోపాటు సమీపంలోని పలు రైస్ మిల్లులను ఆయన సందర్శించి ధాన్యం నిలువలు, కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో ఎన్నో మార్పులు చేస్తానని, ఇది ప్రజా ప్రభుత్వమని, రైతు ప్రభుత్వం అని నిరంతరం ప్రకటనలు చేసే మంత్రి నియోజకవర్గంలో జరుగుతున్న ధాన్యం, మక్కలు, పొద్దు తిరుగుడు కొనుగోళ్లపై ఇప్పటివరకు కనీసం జిల్లా స్థాయి అధికారులతో రివ్యూ నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎన్నడు కూడా తమ పంటను విక్రయించడంలో ఇబ్బందులు పడలేదన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. గతేడాది ధాన్యం నిలువలే రైస్ మిల్లులో ఉన్నందున ప్రస్తుతం కొనుగోలు జరగడం లేదన్నారు. మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ మిల్లుల్లో ఉన్న పాత స్టాకును ఖాళీ చేయించడంలో నిర్లక్ష్యం చేయడం వల్లే కొత్త స్టాకును మిల్లు యజమానులు తీసుకోలేకపోతున్నారని అన్నారు. ఒక మంత్రి ప్రాతినిథ్యం వహించే నియోజకవర్గం లోని రైతులే ఇంత ఇబ్బందులకు గురవుతున్నారంటే సాధారణ నియోజకవర్గాల్లో రైతుల పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. వెంటనే మంత్రి పొన్నం స్పందించి జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో రివ్యూ నిర్వహించి హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు జిల్లాలో వడ్లు, మక్కలు, పొద్దు తిరుగుడు పంటలను వెంటనే కొనుగోలు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రోహిణి కార్తె సమీపిస్తున్నదని, వానాకాలం పనులకు సన్నద్ధమవుతున్న రైతులకు ఇంకా వడ్లు అమ్ముకునే పరిస్థితి లేకపోవడం దారుణం అన్నారు. వెంటనే స్పందించి కొనుగోలు వేగవంతం చేయకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020